మరిన్ని కథనాల కోసం యూట్యూబ్‌లో ప్రసారమవుతున్న మీ SREECHAKRA NewsTVని వీక్షించవచ్చు. ప్లీజ్, సబ్‌స్క్రైబ్, లైక్.

https://www.sreechakranews.com

# శ్రీచక్ర


SREECHAKRA TELUGU DAILY

విలేకరులు కావలెను
శ్రీచక్ర
ఆంధ్రప్రదేశ్-తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాల్లోని అన్ని జిల్లాలు, తాలూకా, మండలాల్లో శ్రీచక్ర తెలుగు దినపత్రికలో SREECHAKRA NewsTV లో వార్తల సేకరణకు విలేకరులు కావలెను. జర్నలిస్టుగా రాణించాలనుకునేవారికి అవకాశం.. ఆసక్తి గల వారు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
మీ.. డాక్టర్ హరినాథరెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్
9848334101
8333000509

సంపుటి 10 | సంచిక 13 | కర్నూలు | బుధవారం 05 ఫిబ్రవరి 2025 | పేజీలు : 08 | వెల రూ. 5.00

Published from Kurnool... Circulated by Andhra Pradesh, Telangana & New delhi

# వికసిత భారత్ తమ ధృఢసంకల్పం



**ఆ లక్ష్యం దిశగా పయనిస్తున్నాం**
**రాష్ట్రపతి ప్రసంగంలో ఇదే స్పష్టం చేశాం**
**రాబోయే 25 ఏళ్ల కాలానికి ప్రజల్లో విశ్వాసం పాదుకొల్పాం**
**తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేయడం లేదు**
**కొందరు సెల్ఫీలు దిగుతూ..అద్దాల మేడల్లో ఉంటారు**
**ప్రతి రూపాయి గ్రామానికి చేరుకునేలా చూస్తున్నాం**
**రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి మోడీ సమాధానం**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(శ్రీచక్ర) : రాష్ట్రపతి ప్రసంగం 'వికసిత్ భారత్' లక్ష్యంపై దేశ దృఢసంకల్పాన్ని పునరుద్ఘాటించిందని ప్రధాని మోడీ అన్నారు. రాష్ట్రపతి ప్రసంగం తమలో ఆత్మవిశ్వాసం నింపిందని, మరోసారి తమ ప్రభుత్వాన్ని ఎన్నుకున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలని చెప్పారు. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి పధ్నాలుగు సార్లు సమాధానం ఇచ్చే అదృష్టాన్ని దేశ ప్రజలు తనకు ఇచ్చారని, ఇందుకు తాను ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. పార్లమెంటులో రాష్ట్రపతి చేసిన ప్రసంగంపై ధన్యవాద తీర్మానానికి లోక్‌సభలో ప్రధాని సమాధానమిస్తూ, 'మనం 2025లో ఉన్నారు. ఒకరకంగా 21వ శాతాబ్దంలో 25 శాతం ముగిసిపోయింది. 20వ శతాబ్దంలో స్వాతంత్య్రం తరువాత, 21వ శతాబ్దంలో 25 ఏళ్లలో ఏం జరిగిందనేది కాలమే చెబుతుంది. రాష్ట్రపతి ప్రసంగాన్ని జాగ్రత్తగా గమనిస్తే, రాబోయే 25 ఏళ్లలో, వికసిత్ భారత్ దిశగా ప్రజల్లో విశ్వాసం పాదుకొలపే దిశగా పనిచేయనున్నాం. వికసిత్ భారత్ లక్ష్యాన్ని రాష్ట్రపతి ప్రసంగం ప్రతిబింబించింది. సరికొత్త ధీమాను కల్పిస్తూ, సామాన్య ప్రజానీకానికి స్ఫూర్తిగా నిలిచిందని మోదీ అన్నారు. 'గరీబీ హటోవా' నినాదంపై మాట్లాడుతూ. ప్రభుత్వం తప్పుడు హామీలు ఇవ్వదని, ప్రజలకు నిజమైన అభివృద్ధిని అందిస్తుందని ప్రధాని అన్నారు. ఇంతవరకూ పేదలుకు 4 లక్షల గృహాలు ఇచ్చామని, గతంలో మహిళలు బహిర్భూమి సిస్టమ్ లేక అవస్థలు పడవారని, ఎవరైతే అన్ని సౌకర్యాలు ఉన్నారో వారికి ఇలాంటి అవసరాలు అర్థం కావని పరోక్షంగా ప్రతిపక్ష కాంగ్రెస్‌కు చురకలు వేశారు. పేదల కోసం 12 కోట్లకు పైగా మరుగుదొడ్లు నిర్మించామని అన్నారు. గత ఐదు దశాబ్దాలుగా 2కోట్ల మంది ప్రజలను పేదరికం నుంచి బయటపడేశామని చెప్పారు. అంకితభావంతో పథకాలు అమలు చేసినప్పుడే ఇలాంటి మార్పు సంభవమని అన్నారు. పేదల గురించి ఉత్తుత్తి హామీలు తాము ఇవ్వమని, అభివృద్ధి చేసి చూపిస్తామని చెప్పారు. పేదలు, సామాన్య ప్రజలు, మధ్యతరగతి సవాళ్లను అవగాహన చేసుకుని, వాటిని అధిగమించేలా చేసేందుకు కట్టుబడి ఉంటామని చెప్పారు. 'ప్రజల సొమ్ము ప్రజల చేతికే' అనేది మా నినాదం. డిజిటల్ సాంకేతికత ద్వారా పారదర్శకత పెంచాం. పది కోట్ల నకిలీ ఖాతాలను గుర్తించి తొలగించాం. ఇథనాల్ బ్లెండింగ్ ద్వారా విదేశీ మారక ద్రవ్యాన్ని ఆదా చేశాం. గతంలో తరచూ రూ.లక్షల కోట్ల అవినీతిపై రోజూ వార్తలు వచ్చేవి. గత పదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలే లేవు. మా హయాంలో మౌలిక వసతుల కల్పనపై భారీగా వెచ్చించాం. కేంద్రంలో పదేళ్లుగా అవినీతి లేకపోవడంతో జనం లాభపడ్డారు. ఆయుష్మాన్ భారత్, జన్ ఔషధి కేంద్రాల ఏర్పాటుతో రోగులకు ఎంతో మేలు జరిగిందన్నారు. మా హయాంలో ప్రతి రూపాయిని ప్రజల కోసమే ఖర్చు చేస్తున్నాం. ప్రజల డబ్బును మేం అద్దాల మేడలు నిర్మించడానికి ఉపయోగించలేదు.. దేశాభివృద్ధికి వినియోగించాం. ప్రపంచ గేమింగ్ రాజధానిగా భారత్ తయారవుతోంది. మే అధికారంలోకి రాకముందు ఎల్‌ఈడీ బల్బు ధర రూ.400 ఉండేది. మా ప్రభుత్వం రాగానే ఎల్‌ఈడీ బల్బును రూ.40కే పంపిణీ చేశాం. దీని ద్వారా దేశ ప్రజలకు రూ.20వేల కోట్లు ఆదా అయింది. మా పాలన బాగుండటం వల్లే మళ్లీ గెలుస్తున్నాం. హరియాణాలో మూడోసారి అధికారంలోకి వచ్చాం. మహారాష్ట్రలోనూ తిరిగి అధికారంలోకి వచ్చాం'అని ప్రధాని వివరించారు.

# ప్రభుత్వ పథకాల పక్కా అమలుకు నిరంతర అభిప్రాయ సేకరణ

**లబ్ధిదారుల నుంచి సేకరించిన సర్వే ఫలితాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష**
**పథకాల అమలులో ఏ స్థాయిలో కూడా సిబ్బంది, ఉద్యోగుల అలసత్వం కనిపించకూడదన్న సిఎం చంద్రబాబు**




అమరావతి(శ్రీచక్ర) :-రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల విషయంలో ఎక్కడా అలసత్వం, అవినీతి, నిర్లక్ష్యం కనిపించకూడదని సిఎం చంద్రబాబు నాయుడు అధికారులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలు సక్రమంగా జరగాలని....ప్రజల నుంచి వస్తున్న ఫీడ్ బ్యాక్ ఆధారంగా అవసరమైన మార్పులు చేసుకుని పనిచేయాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల నిర్వహణపై వివిధ రూపాల్లో సేకరించిన సమాచారంపై సిఎం చంద్రబాబు సచివాలయంలో సమీక్ష చేశారు. పింఛన్ల పంపిణీ, అన్న క్యాంటీన్, ఎరువులు పంపిణీ, ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం వంటి అంశాలపై ప్రజల నుంచి ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ స్కానింగ్ తో పాటు పలు మార్గాల్లో నిర్వహించిన సర్వే నివేదికలపై సిఎం సమీక్షించారు. కొన్ని ప్రభుత్వ పథకాల అమలులో అక్కడక్కడా ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులు, ఫీడ్ బ్యాక్ పై సమగ్రంగా విచారించి పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఒక వ్యక్తి పింఛను ఇంటి వద్ద అందడం లేదని ఫిర్యాదు చేసినా, దీపం పథకంలో ఉచిత గ్యాస్ సిలిండర్ డెలివరీలో సమస్యలు వచ్చినా, అవినీతి ఉన్నా, ఆసుపత్రిలో సేవలపై అసంతృప్తి వ్యక్తం చేసినా వాటిపై చర్చించి చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా కార్యక్రమాలపై ప్రజల విశ్లేషించాలని సూచించారు. వ్యక్తుల వల్ల గాని, వ్యవస్థలో లోపాల వల్లగాని సమస్య ఉన్నట్లు తేలితే....ప్రతి కాల్ పై విశ్లేషించి చర్యలు తీసుకోవాలని సూచించారు. పొరపాట్లు జరిగితే సరిదిద్దాలని. .అయితే ఉద్యోగుల నిర్లక్ష్యం, అవినీతి ఉంటే మాత్రం సహించవద్దని సీఎం స్పష్టం చేశారు. గ్యాస్ పంపిణీ విషయంలో ఎక్కడైనా అవినీతి జరిగితే...గ్యాస్ ఏజెన్సీలను బాధ్యులను చేయాలని సిఎం సూచించారు.


## తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజల నుండి వినతి పత్రాలు స్వీకరించిన మంత్రి టిజి భరత్

**సమస్యలు తెలిపేందుకు రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన ప్రజలు**



విజయవాడ , ఫిబ్రవరి 4 (శ్రీచక్ర): మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి టి.జి భరత్ తో పాటు రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడు ఎం.ఏ షరీఫ్ పాల్గొన్నారు. ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించిన మంత్రి టి.జి భరత్ వెంటనే అధికారులకు ఫోన్ చేసి ప్రజల న్యాయమైన సమస్యలు వెంటనే పరిష్కరించాలని చెప్పారు. మీ దృష్టికి వచ్చిన ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తీసుకురావద్దని అధికారులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తుందని అన్నారు. చదువుకున్న యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో ఉచిత ఇసుక విధానం తీసుకొచ్చి.. ప్రజలకు ఇసుక ఉచితంగా అందేలా చేశామన్నారు. ఉచిత ఇసుక విధానం అమలులో ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు.

# శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ: రామ్మోహన్ నాయుడు





శ్రీకాకుళం:(శ్రీచక్ర) రథసప్తమి పర్వదినం సందర్భంగా శ్రీకాకుళం అరసవెల్లి సూర్యనారాయణ స్వామి ఆలయంలో మంగళవారం తెల్లవారుజామున వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవాదాయశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ వినయ్ చంద్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. అనంతరం కేంద్రమంత్రి మీడియాతో మాట్లాడుతూ.. తెలుగు ప్రజలకు రథసప్తమి శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం మొదటిసారి రాష్ట్ర పండుగగా రథసప్తమి వేడుకలు నిర్వహిస్తున్నామన్నారు. సీఎం చంద్రబాబు జిల్లాపై ఉన్న అభిమానంతో ఈ నిర్ణయం తీసుకున్నారని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేసామన్నారు. మంగళవారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు స్వామివారి నిజరూప దర్శనం భక్తులకు కల్పిస్తున్నారని, ఆదిత్యుడి దర్శనం కోసం సోమవారం రాత్రి నుంచే ఆలయానికి భక్తులు భారీగా తరలివచ్చారని.. దీంతో ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయన్నారు.మూడు రోజుల పాటు జరుగుతున్న ఉత్సవాలతో శ్రీకాకుళం పట్టణానికి కొత్త శోభ వచ్చిందని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. ఆరోగ్య ప్రదాత దర్శనం కోసం వివిధ రాష్ట్రాల నుంచి భక్తులు వస్తున్నారన్నారు. ఆలయం అభివృద్ధికి చర్యలు చేపట్టామని, కేంద్ర ప్రభుత్వంతో చర్చించి అరసవెల్లి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్‌లో చేరుస్తామని చెప్పారు. సూర్య భగవానుని ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ప్రాచీన దేవాలయాలను కాపాడుకోవాలి అన్నదే ప్రభుత్వ ఉద్దేశమని అన్నారు. శ్రీకాకుళం జిల్లా చరిత్రలో ఎప్పుడూ జరగని విధంగా కార్యక్రమం చేయాలనే ఆలోచనతో పకడ్బంధిగా చేశామని చెప్పారు.కాగా అరసవల్లి సూర్యనారాయణ స్వామి నిజరూప దర్శనం కోసం భక్తులు పోటెత్తారు. ప్రభుత్వ చేసిన ఏర్పాట్లపై వారు ఆనందం వ్యక్తం చేశారు. స్వామివారిని గాయని మంగ్లీ, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణమూర్తి, మామిడి గోవిందరావు తదితరులు దర్శించుకున్నారు.కాగా తిరుమలలో రథసప్తమి వేడుకలు వైభవంగా ప్రారంభమయ్యాయి. రథసప్తమి సందర్భంగా మంగళవారం సప్త వాహనాలపై కోనేటిరాయుడు భక్తులకు దర్శనమివ్వనున్నారు. వాహనసేవలను తిలకించేందుకు వచ్చే భక్తులను దృష్టిలో పెట్టుకొని టీటీడీ అధికారులు భారీ ఏర్పాట్లు చేశారు. గ్యాలరీలలో వేచి వుండే భక్తులు ఇబ్బందులు పడకుండా తిరు వీధుల్లోని గ్యాలరీల్లో జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు. గ్యాలరీల్లో నిరంతరాయంగా భక్తులకు అన్నపానీయాల సరఫరాకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్యాలరీల్లోకి చేరుకోలేని భక్తులు.. వాహనసేవలను తిలకించేందుకు తిరుమాడ వీధులకు వెలుపల అధికారులు ఎల్‌ఈడి స్క్రీన్లు ఏర్పాటు చేశారు.

## స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు కట్టుబడి ఉన్నాం

**పార్లమెంటుకు తెలిపిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ**

న్యూఢిల్లీ,ఫిబ్రవరి4(శ్రీచక్ర) : స్టీల్ ప్లాంట్ పరిరక్షణకు ఎన్డీయే ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ వెల్లడించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పై పార్లమెంట్ వేదికగా కేంద్ర ప్రభుత్వం క్లారిటీ ఇచ్చింది. స్టీల్ ప్లాంట్‌ను కాపాడాలనే ఉద్దేశంతోనే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీని ప్రకటించినట్లు లోక్‌సభ సాక్షిగా కేంద్ర మంత్రి తెలిపారు. ఈ సందర్భంగా విశాఖ స్టీల్ ప్లాంట్ అంశంపై లోక్ సభలో బీజేపీ ఎంపీ సీఎం రమేశ్, జనసేన ఎంపీ బాలశౌరి ప్రశ్నలు లేవనెత్తారు. ఈ మేరకు కేంద్ర మంత్రి భూపతి రాజు క్లారిటీ ఇచ్చారు. ప్లాంట్‌ను కాపాడేందుకే రూ.11,500 కోట్ల ప్రత్యేక ప్యాకేజీ ఆమోదించినట్లు ఆయన స్పష్టం చేశారు. సంస్థని రక్షించుకోవాలనే ఆలోచనతోనే కేంద్రం వేల కోట్ల ప్రకటించి ముందడుగు వేసినట్లు చెప్పుకొచ్చారు. విశాఖ స్టీల్ ప్లాంట్ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటుందని, మొత్తం అప్పులు, బకాయిలు, రుణాలు సహా రూ.38,965 కోట్ల నష్టాల్లో సంస్థ ఉందని కేంద్రమంత్రి భూపతిరాజు వెల్లడించారు. ఉద్యోగులకు జీతాలు చెల్లింపులోనూ సంస్థకు ఇబ్బందులు ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరానికి సంబంధించి సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ నెలల్లో ఉద్యోగులకు కొద్దిమేర మాత్రమే వేతనాలు చెల్లించినట్లు ఆయన చెప్పారు. 2024 ఏప్రిల్, డిసెంబర్ మధ్య సంస్థ రూ.12,615 కోట్ల ఆదాయాన్ని ఆర్జించిందని, అయినా రూ.3,943 కోట్ల నష్టాన్ని చవిచూసిందని కేంద్రమంత్రి వెల్లడించారు.

## ఎపిలో కులగణన సర్వే చేపట్టండి

**సర్వేతో తెలంగాణ ఆదర్శంగా నిలిచింది**
**కూటమి సర్కార్‌కు షర్మిల డిమాండ్**

విజయవాడ,ఫిబ్రవరి4(శ్రీచక్ర) ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కులగణన సర్వే చేపట్టాలని కూటమి ప్రభుత్వాన్ని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల డిమాండ్ చేశారు. తెలంగాణ తరహాలో నిర్ణయం తీసుకోవాలన్నారు. ఐదున్నర కోట్ల రాష్ట్ర



జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలంటూ ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఆమె సూచించారు. మంగళవారం విజయవాడలో షర్మిల విలేకర్లతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఐదున్నర కోట్ల జనాభాలో వెనుకబడిన వర్గాల వారి సంఖ్య ఎంతో తేల్చాలన్నారు. అలాగే కుల వివక్షకు గురవుతున్న బలహీన వర్గాల ప్రజలు ఎంత మంది ఉన్నారో లెక్కలు తీయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మనమెంతో మనకంతా అన్నట్లుగా.. వారి వాటా వారికి దక్కాల్సి ఉందని పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అభిప్రాయపడ్డారు. జనాభా ప్రాతిపదికన న్యాయంగా రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల ముందు కులగణన చేపట్టినా.. బీజేపీ దత్తపుత్రుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్.. ఆ సర్వే వివరాలు తొక్కిపెట్టారని వైఎస్ షర్మిల వ్యంగ్యంగా అన్నారు. ఆ వివరాలు బయటకు రాకుండా జాగ్రత్త పడ్డారంటూ మాజీ సీఎం వైఎస్ జగన్‌పై మండిపడ్డారు. బీజేపీ డైరెక్షన్‌లోనే సర్వే రిపోర్టు బయటకు పొక్కకుండా కుట్ర చేశారంటూ వైఎస్ జగన్‌పై నిప్పులు చెరిగారు. ఇక ఓ వైపు దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ డిమాండ్ చేస్తుంటే.. రిజర్వేషన్ల రద్దుకు కుట్ర అంటూ బీజేపీ తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ ఉచ్చులో మీరు పడవద్దంటూ సీఎం చంద్రబాబుకు ఈ సందర్భంగా వైఎస్ షర్మిల సూచించారు.

## కూటమిలో ఏకపక్ష నిర్ణయాలుండవు

**మంత్రి నారా లోకేశ్ వెల్లడి**



అమరావతి(శ్రీచక్ర) ,కూటమి ప్రభుత్వంలో ఏకపక్ష నిర్ణయాలు ఉండవని చర్చలు, సంప్రదింపుల ద్వారానే నిర్ణయాలు తీసుకుంటామని నారా లోకేశ్ అన్నారు. సంస్కరణలు అమలు చేసే క్రమంలో ఏవైనా తప్పులు దొర్లితే సరిదిద్దు కోవడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ఇవాళ ఇంజినీరింగ్ కళాశాలల మేనేజ్మెంట్ అసోసియేషన్ ప్రతినిధులు లోకేశ్తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ఇంజినీరింగ్ కళాశాలల్లో నాణ్యత పెంచడంపై యాజమాన్యాలు దృష్టి సారించాలని మంత్రి లోకేశ్ వారికి సూచించారు.

శ్రీచక్ర
SREECHAKRA TELUGU DAILY



# సంపాదకీయం

## ఎన్నికలకు వ్యూహకర్తలు అనివార్యమేనా

ఎన్నికలు జరుగుతున్నాయంటే వ్యూహకర్తల అవసరం ప్రతి పార్టీకి ఉంటుంది. రాజకీయాల్లో దక్కామొక్కీలు తిన్న పార్టీ అధినేతలు, అనుభవం, వ్యూహాలలో పేరున్న వారు కూడా ఎన్నికల వ్యూహకర్తలపైనే ఆధారపడుతున్నారు. అంటే వీరి ప్లానింగ్ సక్రమంగా లేకనా? జనం నాడి గతంలో మాదిరిగా పట్టుకోలేకపోతున్నారా? జనరేషన్ గ్యాప్ తో ఈ సమస్య వచ్చిందా? అన్న ప్రశ్నలు పక్కన పెడితే ఎన్నికల్లో అన్ని పార్టీలకూ స్ట్రాటజిస్టుల అవసరం మాత్రం ఉందని అంటున్నారు. అందుకోసం వందల కోట్ల రూపాయలు వెచ్చించడానికి కూడా పార్టీలు సిద్ధమవుతున్నాయి. ఇది ఒక్క తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశంలోని అన్ని పార్టీల పరిస్థితి అలాగే ఉంది. పశ్చిమ బెంగాల్ లోమమత బెనర్జీ కూడా శాసనసభ ఎన్నికల్లో ప్రశాంత్ కిషోర్ ను ఎన్నికల వ్యూహకర్తగా నియమించుకుని మూడోసారి విజయం సాధించారు.గతంలో నేతలు ఒక అంచనా వేసేవారు. నియోజకవర్గాల వారీగా నేతలను ఎంపిక చేసేవారు. దానికి అనేక పద్ధతులను పాటించేవారు. సామాజికవర్గంతో పాటు ధనంతో పాటు పట్టు నేతలకు ఉందా? అని పరిశీలన చేసి టిక్కెట్లు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు జనం మూడ్ మారింది. ప్రజలు ఏం కోరుకుంటున్నారు? ఎవరిని తమ నేతగా భావిస్తున్నారో తెలియని పరిస్థితి ఉంది. సంక్షేమ పథకాలతో పాటు చేసిన అభివృద్ధి కూడా ఏ మాత్రం పనిచేయడం లేదని గతకొన్ని ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. జనం మూడ్ ను బట్టి అభ్యర్థులను ఎంపిక చేయాల్సి ఉంది. అది ఒక్కరి వల్ల కాదు. అందుకు టీం అవసరం. సర్వేలు అంతే ముఖ్యం. జనాభిప్రాయానికి అనుగుణంగా అభ్యర్థులను ఎంపిక చేస్తే అధికారానికి దగ్గరవుతామన్న నమ్మకం ఇటీవల పార్టీ నేతల్లో పెరిగిపోయింది. అందుకే ఎన్నికల వ్యూహకర్తలకు డిమాండ్ పెరిగిపోయింది. ప్రశాంత్ కిషోర్ అందుకున్న వరస విజయాల తర్వాత ఈ ట్రెండ్ మరింత ఎక్కువయింది. తెలుగు రాష్ట్రాల ఎన్నికలను కూడా పరిశీలిస్తే ఇది మరింత అర్థమవుతుంది.2024 ఎన్నికల్లో రాబిన్ శర్మ తెలుగుదేశం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా పనిచేశారు. ఇక ప్రశాంత్ కిషోర్ టీం నుంచి వచ్చిన రుషిరాజ్ ఐప్యాక్ టీంకు సారథ్యం వహించి వైసీపీ వ్యూహకర్తగా నిలిచారు. రాబిన్ శర్మ షో టైమ్, రుషిరాజ్ ఐప్యాక్ టీంలతో తాముచేయాల్సిందంతా చేశారు.అభ్యర్థులఎంపిక నుంచి సోషల్ మీడియాలో ప్రత్యర్థిపార్టీలపై విమర్శలు, సొంత పార్టీ మ్యానిఫెస్టోను బలంగా ప్రజల్లోకి తీసుకెళ్లడం వంటి పనులు చేశారు. ఇటీవల జరిగిన మహారాష్ట్ర ఎన్నికల్లో రాబిన్ శర్మ ఏక్ నాథ్ షిండే కోసం, నరేష్ అరోరా అజిత్ పవార్ కోసం పనిచేశారు. రెండుపార్టీలను విజయం వైపు నడిపించారు. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ తరుపున సునీల్ కనుగోలు పనిచేశారు. కానీ ఫలితం కనిపించ లేదు. తెలంగాణ, కర్ణాటక ఎన్నికల్లో సక్సెస్ అయిన సునీల్ కనుగోలు మహారాష్ట్ర ఎన్నికల్లో మాత్రం ఆ పార్టీకి అధికారాన్ని సాధించిపెట్టలేకపోయారు. అంతెందుకు ఎంతమందినో ముఖ్యమంత్రులను చేసి, దేశంలోనే వ్యూహకర్తగా పేరున్న ప్రశాంత్ కిషోర్ మొన్నటి ఉప ఎన్నికల్లో బీహార్ లో తమ పార్టీ అభ్యర్థులను బరిలోకి దింపి గెలిపించుకోలేకపోయారు.నరేష్ అరోరా టీం గత ఎన్నికల్లో నెల్లూరు వైసీపీఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డికి పనిచేసినా అనుకూల ఫలితం రాలేదు. అంటే ఒక విషయం మాత్రం అర్థమవుతుంది. కేవలం వ్యూహకర్తలతోనే గెలవాలనుకుంటే కుదరదని కూడా ఎన్నికల ఫలితాలు తేల్చిచెప్పాయి. అలాగే వ్యూహకర్త లేకుండా ఎన్నికలకు వెళ్లడం కూడా కష్టమే.గతంలో ఎవరూ ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకో లేదు. గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో రెండుసార్లు కాంగ్రెస్ ను అధికారంలోకి తెచ్చినప్పుడు ఎన్నికల వ్యూహకర్తలను నియమించుకోలేదు. అలాగే చంద్రబాబు నోటి నుంచి కూడా 2009 ఎన్నికల వరకూ ఎన్నికల వ్యూహకర్త అనే మాట వినిపించేది కాదు. కానీ వైఎస్ జగన్ వైసీపీ పెట్టిన తర్వాత, లోకేష్ టీడీపీలో క్రియాశీలం అయిన తర్వాత మాత్రమే స్ట్రాటజిస్ట్ ల ప్రభావం పెరిగిపోయింది. వారి మాటకు విలువ ఎక్కువయింది. టిక్కెట్ల దగ్గర నుంచి అన్ని వారు చెప్పినట్లే నడుచుకుంటున్నారు. కానీ వ్యూహకర్తల వల్ల కూడా ఎక్కువ సార్లు గెలిచింది లేదు. మొత్తం మీద ఏపీలో వ్యూహకర్తల కల్చర్ మొదలయిన నాటి నుంచి వారి చేతుల్లోకే పార్టీ అధినేతలు వెళ్లిపోయినట్లే కనిపిస్తుంది. మరో వైపు బిహార్ ఉప ఎన్నికల్లో పోటీ చేసిన 'ఎన్నికల వ్యూహకర్త' ప్రశాంత్ కిషోర్ కు చెందిన పార్టీ 'జన్ సురాజ్' అన్ని స్థానాల్లోనూ ఓడిపోయింది. నాలుగు స్థానాల్లో పోటీ చేస్తే, మూడింటిలో డిపాజిట్లు కోల్పోయింది. ఈ ఓటమిపై ప్రశాంత్ కిషోర్ స్పందించారు.ఎన్నికల ఫలితాలు వెలువడిన కొద్దిసేపటికి పాట్నాలో విలేకరులతో మాట్లాడిన ప్రశాంత్ కిశోర్ .. తమ పార్టీ పోటీ చేసిన నాలుగు స్థానాల్లో పోలైన మొత్తం ఓట్లలో 10 శాతం ఓట్లను గెలుచుకున్నామని తెలిపారు. అయితే వీటిలో మూడు స్థానాల్లో రాష్ట్రీయ జనతాదళ్ ఓటమి చెందడంలో తమ పార్టీ పాత్ర ఉందన్న వాదనను ఆయన తోసిపుచ్చారు.

# స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలి

### -రోడ్డు పై బైఠాయించిన చెట్నెహళ్ళి గ్రామస్తులు






మంత్రాలయం , ఫిబ్రవరి 4, (శ్రీచక్ర) :మంత్రాలయం మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలో ఉన్న స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి మా స్మశాన స్థలాన్ని మాకే కేటాయించాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో స్మశాన వాటిక వద్ద ఉన్న ముళ్ళ కంపలను తొలగించేందుకు వెళ్లిన వారిపై హరిజనులు అడ్డుకోవడం తో అందుకు నిరసనగా గ్రామంలోని వివిధ సామాజిక వర్గాల ప్రజలు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయి. ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సిఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని గ్రామస్తులతో సామరస్యంగా సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్ రవికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు చేపల నాగేష్, మేకల మల్లేష్ మాట్లాడుతూ, గత కొన్ని ఏళ్లుగా సర్వే నెంబరు 113, 114లల్లో 2.30 ఎకరాల భూమిలో మృతి చెందిన వారిని ఖననం చేస్తున్నామని అయితే గత వైసీపీ ప్రభుత్వంలో అదే సర్వే నెంబరులో ఒక వైపు జగనన్న కాలనీ అంటూ హరిజనులకు ఇళ్లు నిర్మించి ఇచ్చారని దాన్ని అదునుగా చేసుకుని స్మశాన వాటికను ఆక్రమించి వారి కోసం కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసిందని తహసీల్దార్ కు వివరించారు. పూర్వం నుంచి ఉన్న స్మశాన వాటికకు హద్దులు వేసి ఇవ్వాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ మండల సర్వేయర్ అశోక్ తో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జగనన్న కాలనీకి అప్రూవల్ లేకుండా ఎలా ఇళ్లు నిర్మించి ఇస్తారని ఈ విషయం పై ఆరా తీసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయం పై గ్రామంలోని ఒక్క హరిజనులు ఒక వైపు కాగా మిగిలిన సామాజిక వర్గం వారు ఒక వైపు కావడంతో గ్రామంలో ఎప్పుడు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయో తెలియని పరిస్థితి నెలకొనగా ఎస్సై శివాంజల్ రెండు రోజులు సూగూరు గ్రామంలో దేవర ఉత్సవాలు ఉన్నందున సమన్వయం పాటించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజినయ్య ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపిటిసి సభ్యులు రామాంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ అల్లింగప్ప, నాయకులు నాగరాజు, గ్రామ పెద్దలు లక్ష్మన్న, తిక్కస్వామి, మల్లికార్జునతో పాటు సుమారు 60 మందికి పైగా పాల్గొన్నారు.

## తిరుమల రథ సప్తమి వేడుకలకు భారీ బందోబస్తు

తిరుమల,తిరుమల తిరుపతి దేవస్థానం ప్రతి ఏటా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి రథసప్తమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు... ఈ నేపథ్యంలో భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఈ రోజు బందోబస్తు విధులకు హాజరైన సిబ్బందికి జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రావు రు తిరుమల ఎస్.వి హై స్కూల్ గ్రౌండ్ లో సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వి.హర్షవర్ధన్ రాజు మాట్లాడుతూ శ్రీవారి రథసప్తమి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్న నేపథ్యంలో శ్రీ సుమారు 2 లక్షలు పైగా భక్తులు హాజరవుతారు. తదనుగుణంగా సుమారు 1400 మంది పోలీసులతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఉదయం 5:30జీఎ గంటలకు సూర్యప్రభ వాహనంతో ప్రారంభమయ్యే ఈ మహత్తరమైన వేడుకలలో గరుడ వాహనం మరియు చక్ర స్నానానికి భక్తుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. కావున దానికి అనుగుణంగా బందోబస్తు పోలీసు అధికారులు, సిబ్బంది సిద్దంగా ఉండాలన్నారు. పోలీసులు భక్తులతో గౌరవంగా, మర్యాదపూర్వకంగా మెలగి రథసప్తమి రోజున ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకొనే విధంగా చర్యలు చేపట్టామన్నారు. చిన్నపిల్లలు తప్పిపోకుండా ఉండేందుకు పిల్లలకు తప్పనిసరిగా వారి తల్లిదండ్రుల వివరాలు, ఫోన్ నెంబర్లను తెలియజేసే జీయో ట్యాగింగ్ ను అమలు చేస్తున్నాము. దయచేసి పిల్లల తల్లిదండ్రులు పోలీసులకు సహకరించి, ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని భక్తులను కోరారు

# వంద రోజుల లక్ష్యాల్లో ప్రజలకు మేలు చేసే అంశాలను చేర్చండి

### ప్రభుత్వ పథకాలకు బ్యాంకుల ద్వారా రుణాల మంజూరుకు వీలుగా రుణ మేళా ఏర్పాటు చేయండి జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





కర్నూలు, ఫిబ్రవరి, 04 ( శ్రీచక్ర): వంద రోజుల లక్ష్యాల్లో శాఖాపరమైన అంశాలనే కాకుండా వినూత్నంగా ఆలోచించి ప్రజలకు మేలు చేసే అంశాలను కూడా చేర్చాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మూడవ విడత వంద రోజుల లక్ష్యాల పురోగతిపై జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రెండు విడతల వంద రోజుల లక్ష్యాలను అన్ని శాఖలు పురోగతి సాధించాయని కలెక్టర్ అధికారులను అభినందించారు. అదే స్ఫూర్తితో మూడవ విడత 100 రోజుల లక్ష్యాలను కూడా సాధించాలని కలెక్టర్ సూచించారు..సమీక్షలో భాగంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, మార్కెటింగ్, ఉద్యాన, ఏపీ ఎం ఐ పి శాఖల అధికారులు మార్కెటింగ్ సౌకర్యాల ఏర్పాటు, స్టోరేజ్ పాయింట్స్ , వ్యవసాయ ఉత్పత్తుల రవాణా సౌకర్యాలను పెంచేలా తగిన ప్రతిపాదనలను వారం లోపు అందచేయాలని కలెక్టర్ ఆదేశించారు.. ఇందు కోసం నాబార్డ్, ఇతర కేంద్ర ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని సూచించారు.. ఐఐఐటిడిఎం సహకారంతో తక్కువ ఖర్చుతో రైతులకు పనిముట్లు ఇవ్వడం, తదితర అంశాలను పరిశీలించాలన్నారు.. రైతులతో ఈఖూ గ్రూపులను ఏర్పాటు చేయాలని, రూరల్ హాట్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని ఆదేశించారు.. వాటి ఏర్పాటుకు కావలసిన భూమి కేటాయింపు కు ఆర్డీఓలు, డిఆర్ఓ తో చర్చించాలని కలెక్టర్ ఆదేశించారు. మత్స్య శాఖకు సంబంధించి లబ్దిదారులకు 3 వీలర్స్, డొమెస్టిక్ మార్కెటింగ్ యూనిట్ల మంజూరు పై దృష్టి పెట్టాలని కలెక్టర్ జిల్లా మత్స్య శాఖ అధికారిని ఆదేశించారు. మార్కెటింగ్ శాఖకు సంబంధించి మార్కెట్ ఫీజు వసూళ్లు మాత్రమే వంద రోజుల లక్ష్యాల్లో ఉన్నాయని, వ్యవసాయ మార్కెట్లలో సౌకర్యాల ఏర్పాటును కూడా లక్ష్యాల్లో కి చేర్చాలని కలెక్టర్ మార్కెటింగ్ అధికారిని ఆదేశించారు. ఎమ్మిగనూరు లో రైతు బజార్ ఏర్పాటు లో జాప్యంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ సమస్యలు ఉంటే సబ్ కలెక్టర్ తో చర్చించాలన్నారు వారంలోపు ఏంశాన్ని పరిష్కరించాలని కలెక్టర్ మార్కెటింగ్ ఎడిని ఆదేశించారు. టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటుపై కలెక్టర్ ఏపీఎంఐపి పీడీని ఆరా తీశారు..ఆమోదం కొరకు ఫైల్ సెక్రెటరీ దగ్గర ఉందని ఆమె తెలుపగా, ఫైల్ వివరాలను ఇవ్వాలని కలెక్టర్ పిడి ని ఆదేశించారు. పశు సంవర్ధక శాఖకు సంబంధించి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ పథకం కింద యూనిట్స్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు. 13 వ తేదీన జరిగే బ్యాంకర్స్ మీటింగ్లో ఈ అంశాన్ని అజెండాగా చేర్చాలని కలెక్టర్ సూచించారు. అన్ని బ్యాంకులు, అన్ని శాఖల అధికారులతో స్కీమ్ ల వారీగా అక్కడికక్కడే రుణాలు మంజూరు చేసేలా పెద్ద ఎత్తున రుణ మేళా ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ లీడ్ బ్యాంక్ మేనేజర్ ను ఆదేశించారు. నిరుద్యోగ యువత, ఎంటర్ప్రెన్యూర్స్ కి ఉపయోగపడేలా అన్ని ప్రభుత్వ పథకాల వివరాలతో ఒక బుక్ లెట్ ను కూడా తయారు చేయించాలని కలెక్టర్ ఎల్డీఎంను ఆదేశించారు. నాబార్డ్ నిధులతో చెక్ డ్యాంల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ ని ఆదేశించారు. సామర్థ్యం ఉన్న స్వయం సహాయక సంఘ మహిళలకు ఓూఓఇ లు ఏర్పాటు చేసేందుకు ముందుకు వస్తున్నారని, వారికి ఏపీఐఐసీ భూమిని కేటాయించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్డిఎ ఏపీఐఐసి అధికారులను ఆదేశించారు. వందరోజుల లక్ష్యాల్లో భాగంగా పరిశ్రమల శాఖ, ఫ్యాక్టరీల ద్వారా ఉపాధి పొందిన వివరాల డేటాను తీసుకోవాలని కలెక్టర్ జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారిని ఆదేశించారు.. అలాగే కర్నూలు నగరంలో మార్టులు, షాపుల ద్వారా ఉపాధి పొందిన వారి డేటాను సేకరించాలని మున్సిపల్ కమిషనర్ కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. ఎం ఎస్ ఎం ఈ సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని, కర్నూలు రూరల్, అర్బన్ మండలాల్లో ఎక్కువగా పెండింగ్ ఉందని, వీటిని త్వరగా చేయించాలని కర్నూలు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. విద్యాశాఖకు సంబంధించి మూడు నెలల లోపు అన్ని స్కూళ్లను విజిట్ చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు.. 8,9, 10 తరగతులకు సంబంధించిన విద్యార్థులకు బెస్ట్ టీచర్స్ తో వివిధ బోధనా పద్ధతుల ద్వారా పాఠాలు చెప్పే వీడియో లను తయారు చేయించాలని కలెక్టర్ డీఈవో ను ఆదేశించారు. వీటిని యూట్యూబ్లో అప్లోడ్ చేసి విద్యార్థులకు చూపించాలని సూచించారు..వచ్చే హాలీడేస్ లో ఈ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సోషల్ వెల్ఫేర్ బిసి వెల్ఫేర్ హాస్టల్ లలో త్వరితగతిన మరమ్మతులను పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంజూరు చేసిన నిధులను పూర్తిగా వినియోగించుకునేలా,మార్చి లోపు పనులు పూర్తి కావాలని ఇంజనీరింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. పోషన్ ట్రాకర్ లో డేటాను తప్పనిసరిగా అప్లోడ్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు.. ఈ అంశంపై సిడిపిఓ లకు, సూపర్వైజర్లకు తగిన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. నగరంలో గ్రీనరీ పెంచే విధంగా ప్లాంటేషన్ చేపట్టాలని , ఇందు కోసం అటవీశాఖ నుంచి మొక్కలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు.శివారు ప్రాంతాల్లో కూడా ఇంటింటి చెత్త సేకరణ జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. గూడూరు మున్సిపాలిటీలో పారిశుధ్యం అధ్వాన్నంగా ఉందని, చెత్తను తొలగించి క్లీన్ చేయించాలని గూడూరు మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు..వచ్చే మూడు నెలల్లో పూర్తయిన అన్ని చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను ఫంక్షన్ లోకి వచ్చేటట్లు చూడాలని డిపిఓను ఆదేశించారు. టిడ్ కో ఇళ్లకు సంబంధించి ఏ ఏ మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలి, ఎంత బడ్జెట్ అవసరం, లబ్ధిదారులకు ఇల్లను స్వాధీనం చేసే అంశాలపై పూర్తి నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ టిడ్ కో అధికారిని ఆదేశించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక,కర్షక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దు చేయాలి




ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 4(శ్రీ చక్ర):– కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక,కర్షక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఏఐకెఎంఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సత్యన్న,ఐ.ఎఫ్.టి యు జిల్లా నాయకులు ఎస్.బాలరాజు డిమాండ్ చేశారు.మంగళవారం స్థానిక ఎమ్మిగనూరు పట్టణంలోని సోమప్ప సర్కిల్ నందు ఐ. ఎఫ్.టి.యు, ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దేశంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్మిక ,రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొచ్చి, దేశవ్యాప్తంగా కార్మికులను రైతులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను కాలరాస్తూ 44 కార్మికుల హక్కుల చట్టాలను కుదించి, నాలుగు లేబర్ కోడ్ లుగా చేయడం దారుణం అన్నారు. ఈ సంవత్సరం ఏప్రిల్ ఒకటి నుండి నాలుగు లేబర్ కోడులను అమలు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం సిద్ధమైందన్నారు. తక్షణమే ఆ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని, కార్మికుల హక్కులను కాలరాస్తున్న నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని కోరారు. రైతులకు ఉరితాళ్లు బిగించే విధంగా ఉన్న మూడు నల్ల చట్టాలను మరోసారి ముందుకు తీసుకురావడానికి కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని అన్నారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ శక్తులు పెట్టుబడి ద్వారా దేశ వ్యవసాయరంగ సంపద మొత్తం కార్పొరేట్ శక్తులకు కట్టపెట్టేందుకు బిజెపి ప్రభుత్వం ఆర్థిక ప్రణాళికలను సిద్ధం చేసిందని విమర్శించారు. తక్షణమే వ్యవసాయక మూడు నల్ల చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మిర్చి, పత్తి పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని కోరారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలకు మద్దతు తెలపడం సరైనది కాదని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పంట నష్టపరిహారం ,రైతు భరోసా వంటివి నేటి వరకు ఎన్డీఏ కూటమి టిడిపి ప్రభుత్వం అమలు చేయలేదని అన్నారు.తక్షణమే రైతులకు అందాల్సినటువంటి నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి.వై.ఎల్ డివిజన్ కన్వీనర్ మునెప్ప,ఏఐకెఎంఎస్ నాయకులు నాగేంద్ర,రాఘవేంద్ర,అంజినయ్యా, ఉరుకుందు,నరసింహులు,ఓబులేషు,ఐఎఫ్.టి.యు డివిజన్ నాయకులు బాబు,జాషువా,వినోద్, రామలింగ తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ.5వేలుజరిమాన

### కర్నూలు జిల్లా పి.డి.జె.కోర్టు తీర్పు వెలువరింపు గుడ్ ట్రయల్ మానిటరింగ్ వ్యవస్థ బలోపేతం




కర్నూలు, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర): కర్నూలు జిల్లా ఎస్పీ పర్యవేక్షణలో కర్నూలు పోలీసులు ముద్దాయిలకు కఠిన శిక్షలకై గట్టి చర్యలు చేపట్టారు. జరిగిన విషయం. ముద్దాయి నందికొట్కూరుకు చెందిన కురువ రవి హత్యకు గురి కాబడిన వ్యక్తి పగిడియాల మండలం, గణాపురం గ్రామమునకు చెందిన కురువ వెంకట రమణ ఇద్దరూ స్నేహితులు. కురువ రవి తన అవసరాల నిమిత్తం వెంకటరమణ వద్ద నుండి రూ. 16 లక్షలు అప్పుగా తీసుకొని ఎన్నిరోజులైన ఇవ్వనందున, వెంకటరమణ తరుచూ అడుగుతున్నందున, ఎలాగైనా వెంకటరమణ ను చంపాలనే ఉద్దేశంతో అతనిని రవి అత్తగారి గ్రామము అయిన రుద్రవరం నకు వస్తే ఇవ్వ వలసిన డబ్బు ఇప్పిస్తాను అని చెప్పగా, సదరు వెంకటరమణను బి. తాండ్రపాడు గ్రామ సమీపములో గల హంద్రీనీవా సృజల స్రవంతి కెనాల్ గట్టు దెగ్గరకు పిలుచుకొనిపోయి, ముద్దాయి అయిన రవి తన వద్ద ఉన్న పిడిబాకుతో వెంకటరమణపై దాడి చేసి హతమార్చినాడు. సదరు ఘటనకు సంబందించి కురువ వెంకటరమణ తండ్రి అయిన కురువ చంద్రుడు పిర్యాదు మేరకు సి.ఆర్.నెం.41/2017 యు/ఎస్302,201 ఐపిసి క్రింద కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ నందు అప్పటి సి.ఐ సి.మహేశ్వర రెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టి సమగ్ర నివేదికను కోర్టుకు సమర్పించారు. ప్రస్తుత కర్నూల్ తాలూకా పోలీస్ స్టేషన్ సి.ఐ శ్రీధర్ కేసుకు సంభందించిన సాక్షులను క్రమంతప్పకుండావాయిదాలకు కోర్టు లో హాజరు అయ్యేలా చూసి ముద్దాయికి శిక్ష పడేలా ప్రయత్నం చేసినారు. అన్ని కోణాల్లోవిచారించిన జిల్లా కోర్టు జడ్జి ముద్దాయికి యావజ్జీవ కారాగార జైలు శిక్ష మరియు రూ. 5 వేలు జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.

## సూర్య భగవానుడు దేవాలయం నందు పూజ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్ఆర్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి



కల్లూరు, ఫిబ్రవరి 4(శ్రీచక్ర): సకల జీవచరాలకు ప్రాణాధారమైన వెలుగును అందిస్తూ, జీవ మనుగడకు తోడ్పాటు అందిస్తున్న ప్రత్యక్ష దైవం సూర్య భగవానుడు. మంగళవారం రథ సప్తమి పర్వదిన సందర్భంగా సూర్య భగవానుడు దేవాలయం నందు ప్రత్యేక పూజలు నిర్వహించిన పాణ్యం మాజి ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి.


## జిల్లా ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన.. రాఘవేంద్ర రెడ్డి



మంత్రాలయం, ఫిబ్రవరి 4(శ్రీచక్ర) : కర్నూలు జిల్లాలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎస్పీ విక్రాంత్ పాటిల్ ను మంగళవారం మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జ్ ఎన్ రాఘవేంద్ర రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్చం అందజేశారు.అనంతరం మంత్రాలయం నియోజక వర్గం సమస్యలపై ఎస్పీ విక్రాంత్ పాటిల్ తో చర్చించినట్లు తెలుస్తోంది

# కోడుమూరు వైసీపీకి ఎదురు దెబ్బ

## కోట్ల సూర్య సమక్షంలో టీడీపీలో చేరిక





కర్నూలు, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర): కోడుమూరు నియోజక వర్గానికి చెందిన కున్నూరు, మాచాపురం, పాలకుర్తి, పి.కోటకొండ, గోరంట్ల గ్రామాలకు చెందిన సుమారు 300 మంది వైసిపి కార్యకర్తలు టీడీపీలో చేరారు. మంగళవారం డోన్ శాసన సభ్యులు, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. కోడుమూరు నియోజకవర్గ పార్టీ నేతలు మాజీ సర్పంచ్ సీబీ లతమ్మ, మధు రెడ్డి, పరమేశ్వర రెడ్డి, హేమాద్రి రెడ్డి, రాంబాబు, మల్లి గౌడ్ లు వీరిని టీడీపీ లో చేర్పించడానికి కృషి చేశారు. ఈ సందర్భంగా కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆవేదన చెందారు. అయినా ప్రజలు టీడీపీ మీద పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయకుండా సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు సూపర్ సిక్స్ పేరుతో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల కోసం శ్రమిస్తున్న తీరు ప్రపంచ దేశాల ఆర్థికవేత్తలు, పారిశ్రామికవేత్తలనే కాకుండా రాజకీయ ప్రముఖులను ఆశ్చర్యపరుస్తుందని అన్నారు. రాష్ట్రంలో వైసిపి కి భవిష్యత్తు లేదని ఆ పార్టీ నేతలు గ్రహించారని కోట్ల అన్నారు. దీని కారణంగా వైసిపి కార్యకర్తలు, నాయకులు ఆ పార్టీని వీడి టీడీపీలో చేరడానికి ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. టీడీపీలో చేరిన వారిలో ఎరుకలి నాగరాజు, ఎరుకలి నర్సి, ఎరుకలి మద్దిలేటి, ఎరుకలి ఎల్ల కృష్ణ, ఎరుకలి రవి కుమార్, ఎరుకలి శ్రీను, ఎరుకలి ఆనంద్, ఎరుకలి ధనుంజయ్, ఎరుకలి కోనయ్య, మచపురం చంద్ర, కేబీ నరసి, నాగరాజు తదితరులు ఉన్నారు.

# కాంతి దాతకు కైమోడ్పులు

## క్రెడో పాఠశాలలో ఘనంగా రథసప్తమి వేడుకలు





కర్నూలు, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర): రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ.తాండ్రపాడులోని క్రెడో పాఠశాల క్రీడా ప్రాంగణంలో విద్యార్థులతో సామూహిక సూర్య నమస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కె.నాగరాజు వివిధ రకాల యోగాసనాలను విద్యార్థులతో ప్రదర్శింప చేశారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ యోగాసనాల సాధన వలన శరీరానికి అవసరమైన శక్తితో పాటు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు నాగార్జున, నిర్మల, హసీనా, సాయిశ్రీ, శశికళ, సుశీలతో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కమనీయంగా రథసప్తమి వేడుకలు




మంత్రాలయం, ఫిబ్రవరి4,(శ్రీచక్ర) : పవిత్ర ధార్మిక క్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠంలో రథసప్తమి వేడుకలు కమనీయంగా జరిగాయి. మంగళవారం పీఠాధిపతి శ్రీ సుబుధేంద్ర తీర్థులు ఆధ్వర్యంలో, రథసప్తమి సందర్భంగా శ్రీ మఠంలో మహా పంచ రథోత్సవాల మహోత్సవం జరిగాయి. రజత గజవాహనం, చెక్క, వెండి, బంగారు, నవరత్న రథాలకు పీఠాధిపతులు మహా మంగళారతి ఇచ్చారు. రజత గజవాహనంపై శ్రీ రాఘవేంద్ర స్వామి ప్రతిమ, చెక్క రథంపై ఆంజనేయ స్వామి, వెండి రథంపై శ్రీ మద్వాచార్యులు, బంగారు రథంపై శ్రీ సత్యనారాయణ స్వామి, నవరత్నరథంపై శ్రీ మూల రామ దిగ్విజయ రామ, జయరామ దేవర చిత్రపటాల ను ఉంచి అశేష భక్త జనం నడుమ భక్తిశ్రద్ధలతో రథోత్సవాలు నిర్వహించారు. అంతకు ముందు గ్రామ దేవత శ్రీ మంచాలమ్మకు ప్రత్యేక పూజలు చేసి, శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్నికి విశేష పూజలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా రథోత్సవాల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మఠం ఏఏఓ మాధవ శెట్టి, మేనేజర్ వెంకటేష్ జోషి, ధార్మిక అధికారి శ్రీపతి ఆచార్, సహాయ మేనేజర్ ఐపి నరసింహ మూర్తి, ధార్మిక సిబ్బంది వ్యాసరాజాచార్, బిందుమాధవాచార్, కుర్ది జయ తీర్థాచార్ తదితర మఠం పండితులు, అధికారులు పాల్గొన్నారు.

## జ్ఞానమే అమృతం- దానికోసం నిరంతరం శోధించాలి

### శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామిజీ విద్యార్థులకు అనుగ్రహ భాషణం ఇండస్ -మాంటిస్సోరి విద్యాసంస్థలలో గుభాళించిన సంస్కృతీ పరిమళం




కర్నూలు, ఫిబ్రవరి 4(శ్రీచక్ర): విద్య అంటే కేవలం ఉపాధి కోసమే కాకుండా, సమాజహితానికి ఉపయోగపడే జ్ఞాన సముపార్జన చేయాలని గన్నవరం భువనేశ్వరి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ కమలానంద భారతి స్వామిజీ విద్యార్థులకు అనుగ్రహ భాషణం చేశారు. రథసప్తమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇండస్ - మాంటిస్సోరి పాఠశాలల క్రీడా ప్రాంగణంలో దాదాపు మూడు వేల మంది విద్యార్థులతో సామూహిక నమస్కారములు అత్యంత శ్రద్ధా భక్తులతో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజ్య స్వామిజీ విద్యార్థులకు అవసరమైన అనేక విషయాలను ఉటంకించారు. ఈ కార్యక్రమంలో మాంటిస్సోరి -ఇండస్ పాఠశాలల కరెస్పాండెంట్ కె.ఎన్.వి. రాజశేఖర్, మాంటే - మైన్స్ ఇంటర్నేషనల్ పాఠశాలల కరెస్పాండెంట్ డాక్టర్ కె.ఎన్.వి. గాయిని రాజశేఖర్, ఇండస్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మీనాక్షి విల్సన్, ఇండస్ కార్య నిర్వాహక అధ్యక్షులు విల్సన్ అగస్టిన్, ప్రధానోపాధ్యాయిని కిరణ్మయి, సి.బి.ఎస్.సి. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు రెడ్డి, యోగా మాస్టర్ పి. శ్రీనివాసులు, గోదా గోకులం వ్యవస్థాపక అధ్యక్షులు మారం నాగరాజు గుప్త, పాలాది సుబ్రహ్మణ్యం, తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డితో పాటు బోధన బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.



## ఫిబ్రవరి 10 వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం

### 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరూ తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చూడాలి: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



కర్నూలు, ఫిబ్రవరి 3 (శ్రీచక్ర): విద్యార్థులందరూ తప్పనిసరిగా నులి పురుగులు నివారించే అల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్రీయ బాల స్వాస్థ కార్యక్రమంలో భాగంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల ఫిబ్రవరి 10వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా 1-19 సంవత్సరాల లోపు విద్యార్థులందరి చేత నులిపురుగుల నివారణ మాత్రలు వేయించాలని సంబంధిత విద్యాశాఖల అధికారులు, ఐసిడిఎస్ పిడి ని ఆదేశించారు..1886 అంగన్వాడీ కేంద్రాలు, 2231 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, 103 జూనియర్ కళాశాలలు, 22 ఐటిఐ విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులందరిచేత ఆల్బెండజోల్ మాత్రలు వేసుకునేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే హాస్టళ్లలో చదువుతున్న విద్యార్థులు కూడా వేసుకునేలా చర్యలు తీసుకోవాలని సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.. ఫిబ్రవరి 10 వ తేదీన మండల స్పెషల్ ఆఫీసర్లు, మునిసిపల్ కమిషనర్లు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు..రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆరు నెలలకు ఒక సారి 1సం. నుండి 19 సం.ల లోపు చిన్నారులకు, విద్యార్థులకు తప్పనిసరిగా అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు..1సం. నుండి 2సం.లు ఉన్న చిన్నారులకు సగం మాత్ర, 3సం.ల నుండి 19సం.ల ఉన్న వారికి ఒక మాత్ర వేసుకోవాలన్నారు. నులిపురుగులు శరీరంలో ఉండడం వల్ల చదువులో ఏకాగ్రత లోపించడం, రక్తహీనత, ఆకలి లేకపోవడం, బలహీనత, కడుపునొప్పి, వికారం, విరోచనాలు, బరువు తగ్గడంతో పాటు అనేక రకాల అనారోగ్య సమస్యలు కూడా వస్తాయన్నారు. విద్యార్థులు ఈ మాత్రలు తీసుకోవడం వల్ల శారీరకంగా, మానసికంగా దృఢంగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. జిల్లా వ్యాప్తంగా అల్బెండజోల్ మాత్రలను పిల్లలకు పంపిణీ జరుగుతుందని, ఒక వేళ ఈ రోజున మాత్రలు వేసుకోని పక్షంలో వారికి మళ్ళీ మాప్ అప్ కార్యక్రమం ద్వారా ఈనెల 17వ తేదీన అల్బెండజోల్ మాత్రలను అందజేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా.బి. నవ్య, అసిస్టెంట్ కలెక్టర్ చల్లా కళ్యాణి, డిఆర్వో వెంకట నారాయణమ్మ, డిఎంహెచ్ఓ డా.శాంతి కళ, సంబధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ ని కలిసి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్రెడ్డి,

ఎమ్మిగనూరు, ఫిబ్రవరి, 4(శ్రీ చక్ర):- కర్నూలు ఎస్పీ కార్యాలయం నందు ఎమ్మిగనూరు ఎమ్మెల్యే ఉ ఖంఅ సభ్యులు డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి కర్నూలు జిల్లా నూతన ఎస్పీగా వచ్చిన జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఎస్పీ) విక్రాంత్ పాటిల్ (ఎఖూ)ని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు



# రోడ్డు భద్రత ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు









భీమవరం ఫిబ్రవరి 4 శ్రీ చక్ర రోడ్డు భద్రత మాసోత్సవాలు - సందర్భంగా రోడ్డు భద్రత ప్రమాదాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన సదస్సు భీమవరం టౌన్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో భీమవరం ఏఎంసి మార్కెట్ యార్డ్ నందు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బైపాస్ రోడ్ లో ఆటోలతో నిర్వహించిన భారీ ర్యాలీని జిల్లా అడిషనల్ ఎస్ పి భీమారావు ప్రారంభించారు. అనంతరం మార్కెట్ యార్డు నందు నిర్వహించిన అవగాహన సదస్సుకు ముఖ్య అతిథులుగా డి .త .ఓ . ఉమామహేశ్వరరావు, భీమవరం డి .ఎస్ .పి . జయ సూర్యలు విచ్చేసి మాట్లాడుతూ అతివేగం ప్రమాదకరమని, సెల్ఫోన్ డ్రైవింగ్ తో ప్రమాదాలు కోరితెచ్చుకోవడం అని, మనం మనతోపాటు ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యాలను చేర్చడం సామాజిక బాధ్యత అని, ట్రాఫిక్ రూల్స్ ను పాటిస్తూ పదిమందికి ఆదర్శంగా నిలవాలని, అధికారులుగా మా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సభకు భీమవరం ఆటో యూనియన్ అధ్యక్షులు ఇంటి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. వేదికపై మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు వెంకటరమణ, రవికుమార్, టూ టౌన్ సి .ఐ కాళీ చరణ్, ట్రాఫిక్ సి .ఐ నారాయణమూర్తిలు ఆటో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ .ఐ . గగారిన్, మోటార్ వెహికల్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్లు ఎన్ .ఎల్ . సుబ్బలక్ష్మి, ఏ ఎస్ పి తేజ, డాక్టర్ .హనుమ లక్ష్మి,భీమవరం ఆటో యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ పంపన గోపి, నాయకులు ములుగుర్తి కృష్ణ , మింద కుదురు రవి,బేతాళ కమలాకర్ ఇర్రింకి సురేష్, ఏనుగు శ్రీను, చెన్నం శెట్టి వాసు, ఆరేపల్లి బాలాజీ, తానింకి బాలాజీ,గిరిడ శ్రీనులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ర్యాలీ, సమావేశానికి వెయ్యి మంది ఆటో కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి సంఘ సేవకులు అల్లు శ్రీనివాసు పాల్గొన్నారు.

## ఈనెల 6న సీజ్ చేసిన బియ్యం వేలం పాట - జె సి రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం ఫిబ్రవరి 4 శ్రీ చక్ర.జిల్లాలో నిల్వ ఉన్న 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ ను ఫిబ్రవరి 6న బహిరంగ వేలం వేయనున్నట్లు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ 6ఎ కేసులలో సీజ్ చేయబడిన 48.330 మెట్రిక్ టన్నుల పిడిఎస్ రైస్ (ప్రజా పంపిణీ బియ్యాన్ని) జిల్లాలోని ఉండి యం.యల్.యస్ పాయింట్ నందు నిల్వ చేయడం జరిగిందన్నారు. విచారణ అనంతరం 6ఎ కేసులు ముగియడంతో సీజ్ చేయబడిన ప్రజా పంపిణీ బియ్యాన్ని కిలో ఒక్కంటికి రూ.20/- చొప్పున ధర నిర్ణయించి బహిరంగ వేలం ద్వారా అమ్మకానికి ఉంచడం జరిగిందని తెలిపారు. ఫిబ్రవరి 6వ తేదీ ఉదయం 11.00 గంటలకు ఉండి ఎం ఎల్ ఎస్ పాయింట్ వద్ద బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి కలిగిన వ్యాపారస్తులు జీఎస్టీ లైసెన్స్ కలిగి ముందుగా రూ.5,000/- ధరావత్తు సొమ్మును చెల్లించాల్సి ఉంటుందన్నారు. వేలంలో హెచ్చు పాటదారునికి సరుకును అప్పగించడం జరుగుతుం దన్నారు. వేలం పాట వాయిదా వేయుట, నిలుపుదల చేయుట, పూర్తిగా రద్దు చేయుటకు జిల్లా యంత్రాంగానికి అధికారాలు ఉన్నాయని ఆ ప్రకటనలో జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు.

## సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా జే.ఎన్.వి గోపాలన్ ఎన్నిక

### ఈనెల 1,2,3తేదీలలో నెల్లూరులో జరిగిన సీపీఎం రాష్ట్ర మహాసభలు.



భీమవరం ఫిబ్రవరి 4 శ్రీ చక్ర సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులుగా ప్రస్తుత జిల్లా కార్యదర్శిగా ఉన్న జే.ఎన్.వి.గోపాలన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు మంగళవారం విలేఖర్లకు ఆయన తెలిపారు. ఆ పార్టీ రాష్ట్ర 27వ మహాసభలు ఈనెల 1,2,3వ తేదీలలో నెల్లూరులో ఉత్సాహపూరితంగా జరిగాయన్నారు. ఈ మహాసభలకు రాష్ట్ర నలుమూలల నుంచి 500మంది ప్రతినిధులు హాజరయ్యారన్నారు. జిల్లా నుంచి 18మంది ప్రతినిధులుగా హాజరయ్యారని తెలిపారు. ప్రజా సమస్యలపై క్షేత్ర స్థాయి నుంచి పోరాడేలా మహాసభ పిలుపునిచ్చిందన్నారు. ఈ మహాసభల్లో నూతన రాష్ట్ర కమిటీ ఎన్నిక కాగా రాష్ట్ర కమిటీ సభ్యులుగా జెఎన్వి గోపాలన్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి విద్యార్థి సంఘ ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షులుగా, డి.వై.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శిగా, సీఐటీయూ జిల్లా అధ్యక్షులుగా, 1998లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికై, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుగా సుదీర్ఘ కాలం పనిచేసిన గోపాలన్ జనవరిలో జరిగిన జిల్లా మహాసభల్లో జిల్లా కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఇప్పుడు రాష్ట్ర మహాసభల్లో రాష్ట్ర కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. ప్రజా పోరాటాలను మరిన్ని నిర్మించే బాధ్యత పెరిగినట్లు తన తెలిపారు.

## ,, విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాట. చెడు అలవాట్లు పై సంగం ఎస్సై విద్యార్థులతో అవగాహన సదస్సు

సంగం. ఫిబ్రవరి 4 (శ్రీ చక్ర)రాబోయే రోజులలో విద్యార్థిని విద్యార్థుల భవిష్యత్తు బంగారు బాటల కొనసాగాలని సంఘం ఎస్సై రాజేష్ వెల్లడించారు. చెడు అలవాటలు మానుకోవాలని చదువుపై ధ్యాస పెట్టి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉన్నదని ఎస్సై వివరించారు. మంగళవారం సంఘం మండలంలోని జండా దిబ్బ గ్రామపంచాయతీ పరిధిలోని విద్యార్థులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడు అలవాట్లు మానుకొని శ్రద్ధగా చదివి గొప్ప విద్యావంతులు కావాలని ఆయన కోరారు. చదివే చదువుకు పెరిగే అలవాట్లకు ఎటువంటి సంబంధం లేదని అలాంటిది తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు సంబంధించి పేరు తెచ్చిన సమయంలో అతనికి ప్రతిష్టలు పెరుగుతాయని ఆయన అన్నారు.



చెడు అలవాట్లకు సంబంధించి చెడ్డ పనులు చేయడంపై చేయకూడదని ఆయన తెలిపారు.. ఈ కార్యక్రమంలో స్కూలుకు సంబంధించి ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ తో సమావేశమైన వన్ మిలియన్ వన్ బిలియన్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిదులు.





భీమవరం ఫిబ్రవరి 4 శ్రీ చక్ర.జిల్లాలోని యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో చేయూతనివ్వాలని 1ఎం1బి ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి సూచించారు. మంగళవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి 1ఎం1బి (వన్ మిలియన్ వన్ బిలియన్) స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులతో సమావేశమై జిల్లాలోని యువతకు ఉపాధి అవకాశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలోని యువతీ యువకులకు నైపుణ్యాభివృద్ధి శిక్షణను అందించి ఉద్యోగ అవకాశాలు కల్పించే బాధ్యతను చేపట్టాలని సూచించారు. జిల్లా యంత్రాంగం నుండి మీ సంస్థకు అవసరమైన సహాయ సహకారాలను అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని రెండు, మూడు మండలాల్లో మహిళలు ఉపాధి కొరకు ఎక్కువగా విదేశాలకు వలసలు వెళ్తున్నారని ఈ సందర్భంగా ప్రస్తావించారు. అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల ద్వారా శిక్షణను అందించాలని సూచించారు. 1ఎం1బి సంస్థ డైరెక్టర్ అభిరామ్ మాట్లాడుతూ స్కిల్ అండ్ జాబ్ రెడీనెస్ కొరకు మా సంస్థ పనిచేస్తుందని, జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో యువతకు మంచి ఉపాధి అవకాశాలను కల్పించడం లక్ష్యంగా పనిచేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ప్రోగ్రాం మేనేజర్ రెహెమ, జిల్లా హెడ్స్ జాన్, సాగర్ పాల్గొన్నారు.

## జిల్లాలో విపత్తులను ఎదుర్కోవడానికి వినూత్న సమాచారాన్ని క్రోడీకరించి నివేదికను సమర్పించాలని- జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.





- భీమవరం ఫిబ్రవరి 4 శ్రీచక్ర పశ్చిమగోదావరిజిల్లాలోని వాతావరణ మార్పులు, చేపట్టవలసిన చర్యలు, తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో అధ్యయనం చేయడానికి మంగళవారం జిల్లాకు వచ్చిన సిఐఐ (కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ) బృందం తొలుత జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో సమావేశమై కొంత సమయం చర్చించారు. సీఐఐ బృందం వాతావరణంలో మార్పులు, వాతావరణ కాలుష్యం, పర్యావరణం, సస్టైనబులిటీ, అగ్రికల్చర్ అండ్ వాటర్ మేనేజ్మెంట్ తదితర అంశాలపై అధ్యయనం చేయనున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జిల్లాలో తుఫానులు, గోదావరి, ఎర్ర కాలువకు వరద నీరు కారణంగా ఎనమదుర్రు డ్రైన్ ద్వారా నందమూరి అక్విడెక్ట్ నుండి జిల్లాలోని డ్రైన్ లకు పెద్ద ఎత్తున నీరు చేరడం, అలాగే ఉప్పుటేరు సముద్రంలో కలిసే ప్రాంతంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వాతావరణ పరిస్థితులు, త్రాగునీటి వనరుల కలుషితం, విదేశాలకు వలసలు, తదితర అంశాలపై వివరించారు. జిల్లాలో ప్రధానంగా వరి సాగు, ఆక్వాకల్చర్, వాటి అనుబంధ కంపెనీలు ఉన్నాయని తెలిపారు. గోదావరి వెస్టన్ డెల్టా కింద కాలువలు సుమారు 2000 కిలో మీటర్లు, డ్రైనేజీ సిస్టం సుమారు 15000 కిలోమీటర్లు వున్నాయని వివరించారు. గోదావరి వరద పరిస్థితులపై స్థానిక ప్రజలకు పూర్తి అవగాహన ఉందని, అవసరమైతే పునరావాస కేంద్రాలకు తరలి రావడం, జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానంగా యనమదుర్రు డ్రైన్ కు వరద నీరు చేరడంతో పంట పొలాలకు పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతుందని, అలాగే తాగునీటి వనరులు కూడా కలుషితం అవుతున్నాయని వివరించారు. జిల్లాలోని అన్ని అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి సమగ్ర నివేదికను అందజేయాలని ఈ సందర్భంగా సీఐఐ ప్రతినిధులకు జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో న్యూఢిల్లీ సిఐఐ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ స్వాతి సులగన, డిప్యూటీ డైరెక్టర్ జెస్సే ఎ ఇనపర్తి, జి సి ఆర్ ఎస్ కన్సల్టెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు. .

## నేడు న్యూరాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర రాక డాక్టర్ ఎమ్ జగదీష్,డాక్టర్ ఉమేరా లు వెల్లడి

కోట ఫిబ్రవరి 4 (శ్రీచక్ర) : నెల్లూరు కిమ్స్ హాస్పిటల్ నుండి ప్రముఖ న్యూరాలజిస్ట్ (నరముల వ్యాధి నిపుణులు)డాక్టర్ సంఘమిత్ర కోట మండలంలోని జనతా క్లినిక్ ఆసుపత్రికి బుధవారం వస్తున్నట్లు జనతా క్లినిక్ ఆసుపత్రి డాక్టర్ ఎమ్.జగదీష్,డాక్టర్ ఉమేరా లు తెలిపారు.ఈ సందర్భంగా డాక్టర్ జగదీష్ మాట్లాడుతూ ప్రతి నెల మొదటి బుధవారం కోట లో డాక్టర్ సంఘమిత్ర అందుబాటులో ఉంటారని తెలియజేశారు.అదేవిధంగా పక్షవాతం, మూర్ఛ వ్యాధి,తలనొప్పి,మధుమేహం, వెన్నుపూస సమస్యలైనా మెడనొప్పి, నడుము నొప్పి,మూతి వంకర పోవడం, వణుకు,తల తిరగడం,కండరాలు నరాలు బలహీన మవ్వవడం,మెదడు లేదా వెన్నుముక ఇన్ఫెక్షన్లు,మతిమరుపు,కాళ్లు లాగుట లేదా కాళ్లు గుంజుట,స్పృహ కోల్పోవడం లాంటి లక్షణాలు ఉన్నట్లయితే తక్షణమే జనతా క్లినిక్ ఆసుపత్రిలో చికిత్స చేసుకోవాలని తెలియజేశారు.

## రీ సర్వే గ్రామ సభలు, రెవెన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ లేకుండా త్వరితగతిన పరిష్కరించాలి.- జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి.



భీమవరం ఫిబ్రవరి 4 శ్రీ చక్రమంగళవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని అందరూ రెవెన్యూ డివిజన్ అధికారులు తాహసిల్దార్, మండల సర్వే అధికారులతో గూగుల్ మీట్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా లోని జరిగిన రీ సర్వే గ్రామసభలు, రెవిన్యూ సదస్సులో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల నుండి వచ్చిన పిటిషన్లు ముటేషన్స్ భూ హక్కుల కు సంబంధించినవి పిటీషన్లను తహసిల్దార్లు క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. త్వరగా పరిష్కారమయ్యేలా వీఆర్వోలు, ఆర్ఐలు సర్వే అధికారులతో సమన్వయంతో పనిచేసి సంబంధిత పిటీషన్లు త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ఎన్ని పరిష్కారం అయినవి ఇంకా చేయవలసినవి ఎన్ని ఉన్నాయి, ఆలస్యానికి కారణాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాస్థాయిలో పరిష్కారం చేయవలసిన సమస్యలకు సంబంధించిన నివేదికలను సంబంధిత అధికారుల నుండి రప్పించి వెంటనే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లుకు సూచించారు. ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్స్ సంబంధించి ఓటు నమోదుకు జనవరి 31, 2025 నాటికి వచ్చిన దరఖాస్తులు అన్ని పరిశీలించి కాకినాడ రెవిన్యూ అధికారికి ఆమోదం కొరకు పంపించాలని అన్నారు. జిల్లాలోని ఎమ్మెల్సీ గ్రాడ్యుయేషన్ ఎలక్షన్ కొరకు ఏర్పాటు చేసిన 93 పోలింగ్ స్టేషన్లు పరిశీలించి అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు ఎలక్షన్ డి.టి సన్యాసిరావు, ఈడీఎం ఎం.కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలు ఫిబ్రవరి 10న నిర్వహించే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.



భీమవరం ఫిబ్రవరి 4 శ్రీ చక్ర మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఛాంబర్ నందు జాతీయ నులిపురుగుల నిర్మూలన గోడపత్రికను జిల్లా కలెక్టరు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో ఫిబ్రవరి 10న అంగన్వాడి, పాఠశాలలు, కళాశాలల పిల్లలకు ఆల్బెండజోల్ 400 ఎంజి (డి వార్మింగ్ మాత్రలు) మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలన్నారు. జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఫిబ్రవరి 10న జిల్లాలోని అన్ని అంగనవాడి, పాఠశాలలు, కళాశాలలో ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. కడుపులో నులి పురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం, రక్తహీనత వల్ల పిల్లలు నీరసంగా ఉంటారని శారీరక మానసిక ఎదుగుదలకు ఆటంకంగా ఉంటుందన్నారు. నులి పురుగుల నుండి రక్షణకు సురక్షితమైన మంచినీరు త్రాగడం, భోజనానికి ముందు భోజనం తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవడం చేయాలన్నారు. జాతీయ నులిపురుగుల కార్యక్రమం రోజున డీ వార్మింగ్ మాత్రులను తీసుకోక పోతే ఫిబ్రవరి 17న నిర్వహించే మ్యాప్ ఆఫ్ రోజున తప్పని సరిగా ఇప్పించాలని అన్నారు. జిల్లాలో 3 లక్షల 61 వేల 272 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందని, 4 లక్షల మాత్రలు స్టాకు సిద్ధంగా ఉందని పిల్లలకు మాత్రలు అందించేందుకు తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి కోరారు.గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్రీయ భాల సురక్ష కో-ఆర్డినేటరు బి.భావన, ఇంచార్జి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.బి.భానూ నాయక్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కో-ఆర్డినేటరు డా.జి. కీర్తి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## రామచంద్రపురం డిపో నుండి కుంభమేళాకు బస్సు ప్రారంభం





రామచంద్రపురం, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర)"మహా కుంభ మేళా - అయోధ్య " యాత్రకు ప్రత్యేక బస్సును రామచంద్రపురం డిపో నుంచి ప్రారంభించారు. ఈమేరకు మంగళవారం. డిస్ట్రిక్ట్ పబ్లిక్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్, కాకినాడ , కోనసీమ జిల్లా అధికారి ఏం శ్రీ నివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఈ సంధర్భము శ్రీనివాసరావు రామచంద్రపురం డిపో,బస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటిటారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం, రావులపాలెం,డిపో మేనేజర్లు, రామచంద్రపురం డిపో సిబ్బంది, డిపో సూపర్వైసర్లు, తదితరులు పాల్గొన్నారు. కాగా కార్యక్రమం సూపరింటెండెంట్ కె.రవికుమార్ ఆధ్వర్యములో నిర్వహించారు.

## క్షతగాత్రులకు వైసీపీ ఇన్చార్జి సూర్య ప్రకాష్ పరామర్శ.



రామచంద్రపురం, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర) ప్రమాదంలో గాయాలు పాలైన క్షతగాత్రులను రామచంద్రపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జి పిల్లి సూర్య ప్రకాష్ పలువురు నేతలతో కలిసి పరామర్శించారు. మంగళవారం రామచంద్రపురంపట్టణ 9 వ వార్డ్ లో జుత్తుక గులాం హుస్సేన్ (బాష ) ఫ్యామిలీ ఇటీవల యాక్సిడెంటుకి గురికావడంతో దెబ్బలు తగలడంతో వారిని కలిసి ప్రమాదానికి గల కారణాలను అడిగితెలుసుకున్నారు .ఆయన తో పాటు 9వ వార్డు కౌన్సిలర్ కోటి శ్రీకన్య దుర్గాప్రసాద్, సర్పంచ్ కట్ట గోవింద్ , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధురాలు మెడలో గొలుసు అపహరణ.

### సంఘటన స్థలాన్ని పరిశీలించిన డిఎస్పీ,సిఐలు



రామచంద్రపురం, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర)ఒక వృద్ధురాలు మెడలో గుర్తుతెలియని వ్యక్తి గొలుసు లాక్కుని పారిపోయిన సంఘటన రామచంద్రపురం పట్టణం ఏడో వార్డులో చోటుచేసుకుంది. దీంతో విషయం తెలిసిన రామచంద్రపురం డిఎస్పీ రఘువీర్,సిఐవెంకటరమణ లు సంఘటన స్థలాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ మేరకుమంగళవారం రామచంద్రపురం పట్టణం ఏడవ వార్డు గణేష్ నగర్ రైలు గట్టు ప్రక్కన టులెట్ బోర్డు చూసి ఇల్లు చూపించాలని చెప్పి ఇంట్లో ఉన్న కడియాల పార్వతి అనే వృద్ధురాలుని ముఖానికి మాస్క్ ధరించి ఒక వ్యక్తి కోరాడు . దీంతో ఆమె ఆ వ్యక్తికి ఇల్లుచూపిస్తుండగామెడలోసుమారునాలుకాసులు గొలుసు లాక్కుని పారిపోయడు .వెంటనే బాదితురాలు పార్వతిని స్థానిక ఏరియా ఆసుపత్రికి తీసుకెళ్లారు . ఈవిషయం తెలిసిన రామచంద్రపురం డిఎస్పీ, రఘువీర్, సిఐ వెంకటరమణ ఎస్సైనాగేశ్వరరావులు సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించి వివరాలు సేకరించారు. అనంతరం వీరు ఏరియా ఆసుపత్రికి వచ్చి బాధితురాలుపార్వతి ద్వారా వివరాలు సేకరించి ఆమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రామచంద్రపురం ఎస్సై నాగేశ్వరరావు పేర్కొన్నారు.



# స్మశాన వాటిక స్థల సమస్యను పరిష్కరించాలి

### రోడ్డు పై బైఠాయించిన చెట్నెహళ్ళిగ్రామస్తులు





మంత్రాలయం , ఫిబ్రవరి 4, (శ్రీచక్ర) :మంత్రాలయం మండల పరిధిలోని చెట్నిహల్లి గ్రామంలో ఉన్న స్మశాన వాటిక సమస్యను పరిష్కరించి మా స్మశాన స్థలాన్ని మాకే కేటాయించాలని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం గ్రామంలో స్మశాన వాటిక వద్ద ఉన్న ముళ్ళ కంపలను తొలగించేందుకు వెళ్లిన వారిపై హరిజనులు అడ్డుకోవడం తో అందుకు నిరసనగా గ్రామంలోని వివిధ సామాజిక వర్గాల ప్రజలు రోడ్డు పై బైఠాయించి రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు నిలిచిపోయి. ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. విషయం తెలుసుకున్న సిఐ రామాంజులు, ఎస్సై శివాంజల్ తమ సిబ్బందితో అక్కడికి చేరుకుని గ్రామస్తులతో సామరస్యంగా సమస్య పరిష్కరించుకోవాలని సూచించారు. అనంతరం గ్రామస్తులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్ రవికి డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు చేపల నాగేష్, మేకల మల్లేష్ మాట్లాడుతూ, గత కొన్ని ఏళ్లుగా సర్వే నెంబరు 113, 114లల్లో 2.30 ఎకరాల భూమిలో మృతి చెందిన వారిని ఖననం చేస్తున్నామని అయితే గత వైసీపీ ప్రభుత్వంలో అదే సర్వే నెంబరులో ఒక వైపు జగనన్న కాలనీ అంటూ హరిజనులకు ఇళ్లు నిర్మించి ఇచ్చారని దాన్ని అదునుగా చేసుకుని స్మశాన వాటికను ఆక్రమించి వారి కోసం కమ్యూనిటీ హాలు నిర్మించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు తెలిసిందని తహసీల్దార్ కు వివరించారు. పూర్వం నుంచి ఉన్న స్మశాన వాటికకు హద్దులు వేసి ఇవ్వాలని కోరారు. స్పందించిన తహసీల్దార్ మండల సర్వేయర్ అశోక్ తో చర్చించి చర్యలు తీసుకుంటామని తెలిపారు. జగనన్న కాలనీకి అప్రూవల్ లేకుండా ఎలా ఇళ్లు నిర్మించి ఇస్తారని ఈ విషయం పై ఆరా తీసి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయం పై గ్రామంలోని ఒక్క హరిజనులు ఒక వైపు కాగా మిగిలిన సామాజిక వర్గం వారు ఒక వైపు కావడంతో గ్రామంలో ఎప్పుడు ఎలాంటి సంఘటనలు చోటు చేసుకుంటాయో తెలియని పరిస్థితి నెలకొనగా ఎస్సై శివాంజల్ రెండు రోజులు సూగూరు గ్రామంలో దేవర ఉత్సవాలు ఉన్నందున సమన్వయం పాటించాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంజినయ్య ఉప సర్పంచ్ వీరనాగప్ప, ఎంపిటిసి సభ్యులు రామాంజనేయులు, మాజీ సర్పంచ్ వెంకటేష్, ఉప సర్పంచ్ అల్లింగప్ప, నాయకులు నాగరాజు, గ్రామ పెద్దలు లక్ష్మన్న, తిక్కస్వామి, మల్లికార్జునతో పాటు సుమారు 60 మందికి పైగా పాల్గొన్నారు.

## చేదువాడలో హెల్మెట్ ప్రాముఖ్యతపై గొల్లపాలెం ఎస్సై అవగాహన





కాజంలూరు, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర)కాజులూరు మండలం చేదువాడ గ్రామంలో కోరంగి కెనాల్ వంతెన వద్ద గొల్లపాలెం ఎస్సై మోహన్ కుమార్ ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ అవగాహన కల్పించారు. ఈ మేరకు మంగళవారం కాకినాడ జిల్లా ఎస్ పి జి బిందు మాధవ్, ఆదేశాల మేరకు గొల్లపాలెం ఎస్ ఐ మోహన్ కుమార్ చేదువాడ జంక్షన్ వద్ద ప్రజలకు, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ యొక్క ప్రాధాన్యత తెలియజేసి, సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని పలు సూచనలు చేసారు. అదే విధంగా చేదువాడ జంక్షన్ వద్ద సిసిటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఈసంధర్బంగా వ్యాపారులకు సూచించారు. సందర్భంగా ఎస్సై మోహన్ కుమార్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనాల తప్పనిసరిగా హెల్మెట్ వాడుకుని అనివార్యం కారణంగా జరిగే ప్రమాదాల్లో ప్రాణాలు కాపాడుకోవాలని సూచించారు .అలాగే నిబంధన ప్రకారం రహదారి భద్రతలు పాటించాలని సూచించారు.

## మొక్కలు మానవ జీవితానికి జీవనాధారం...!

### విఎస్ఎం కళాశాలలో వనం మనం లో ప్రిన్సిపాల్ ఆలీ అన్సారీ



రామచంద్రపురం, ఫిబ్రవరి 4 (శ్రీచక్ర) పచ్చని మొక్కలు మానవుని జీవితానికి జీవనాధరమని విఎస్ఎం అటానమస్ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎన్ అలీ అన్సారీ అన్నారు. వనమహోత్సవ వారోత్సవాల్ని పురస్కరించుకుని మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ మొదటి మొక్కని నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. కళాశాల బోటని డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఈ కార్యక్ర´మం చేపట్టి విద్యార్థులకు కార్యక్ర మముఖ్యోద్దేశాన్నివివరించారు. ఇటువంటి కార్యక్ర´మాల నిర్వహణ ద్వారా విద్యార్థుల్లో సామాజిక సేవా నైపుణ్యాలు పెంపొందిడం అభినందనీయమని కళాశాల వైస్ ప్రెసిడెంటు ఎంఎస్ఎన్ మూర్తి డిపార్ట్మెంటు అధ్యాపకుల్ని అభినందించారు. లైఫ్ సైన్స్ హెచ్ ఓ డి ఎ చంద్రావతి, బోటని అధ్యాపకులు యమ్ రాజేశ్వరి, యమ్ . రత్నజ్యోతి,యమ్ అరుణ్ థెరిస్సా, లైబ్రెరియన్ సి.హెచ్ రామకృష్ణ విద్యార్థిని విద్యార్థులు పాల్గున్నారు.

## లేబర్ కోర్టు తీర్పును కాలేజీ యాజమాన్యం తక్షణమే అమలు చేయాలి

### మాట్లాడుతున్న ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి



కోట ఫిబ్రవరి 4 (శ్రీచక్ర) : లేబర్ కోర్టు గుంటూరు వారి తీర్పును కాలేజీ యాజమాన్యం తక్షణమే అమలుచేయాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం కోట మండలంలోని షాదీ మంజిల్ లో ఎన్ బి కే ఆర్ ఐ ఎస్టీ నాన్ టీచింగ్ ఉద్యోగులు సమస్యపై అఖిల పక్ష పార్టీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ఎన్. చంద్రశేఖర్ రెడ్డి,పలువురు నాయకులు మాట్లాడుతూ కాలేజీ యాజమాన్యం యొక్క విధానాలకు వ్యతిరేకంగా 2017 లో లేబర్ కోర్టు గుంటూరు వారిని ఆశ్రయించారని అన్నారు. అయితే ఇప్పటివరకు గుంటూరు వారు ఇచ్చిన తీర్పును కాలేజీ యాజమాన్యం అమలుపర్చ లేదని వాపోయారు. అంతేకాకుండా కాలేజీ యాజమాన్యం కాలయాపన చేయడం వలన యూనియ న్ లోని ఉద్యోగులకు కుటుంబ పోషణ భారమై, అనారోగ్యాలకు గురి అవుతున్నారన్నారు. కాలేజీ యాజమాన్యం లేబర్ కోర్టు తీర్పును అమలుపర్చకుండా ఉద్యోగులను 58 సంవత్సరాలకే రిటైర్ చేస్తున్నారని, అంతేకాకుండా సర్వీసులో మరణించిన ఉద్యోగులకు,రిటైర్ అయిన ఉద్యోగులకు ఎలాంటి విధమైన బెనిఫిట్స్ చెల్లించలేదని తెలిపారు. అనంతరం ప్రస్తుత పరిణామాలుకు కాలేజీ యాజమాన్యం నిరంకుశ,నిర్లక్ష్య వైఖరిని వ్యతిరేకిస్తూ యూనియన్ లోని ఉద్యోగులు కొరకు నిరాహార దీక్ష చేయుటకు కార్మిక అధినాయకులు,అఖిల పక్ష పార్టీ నాయకులు కలిసి నిర్ణయం తీసుకుంటామని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు అన్నారు. ఇప్పటికైనా కాలేజీ యాజమాన్యం స్పందించి నాన్ టీచింగ్ ఉద్యోగుల సమస్యలుకు పరిష్కారం చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి,జిల్లా కార్యవర్గ సభ్యులు ప్రభాకర్, సిపిఐ నియోజకవర్గం కార్యదర్శి శశికుమార్,ఏ ఐ టి యు సి నాయకులు ఎంబేటీ. చంద్రయ్య,సిపిఐ నాయకులు షేక్. కాలేషా,చిల్లకూరు మండల కార్యదర్శి జి.రమేష్,ఎంపిటిసి లు దారా సురేష్, షంషుద్దీన్,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పనబాక.కోటేశ్వరరావు, జనసేన నాయకులు బాల సుబ్రహ్మణ్యం,ఎన్ బి కే ఆర్ ఐ ఎస్టీ నాన్ టీచింగ్ ఉద్యోగులు ఆదేయ్య,ఎస్.బాబురావు,భూపతి, అంకమరాజు,పి.రమణయ్య,తదితర నాన్ టీచింగ్ ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

## మండుతున్న వంట నూనెలు...

విజయవాడ, ఫిబ్రవరి 4,(శ్రీచక్ర) వంట నూనెల ధరల నియంత్రణకు చేపట్టిన చర్యలు ముణ్ణాళ్ల ముచ్చటగా మారాయి. ఇప్పటికే మిల్లింగ్ ధరలకే సన్న బియ్యం విక్రయాలు మాయం కాగా తాజాగా వంట నూనెల ధరల నియంత్రణను కూడా ఎత్తేశారు. వంట నూనెల ప్యాకింగ్ యూనిట్లు, హోల్‌సేల్ వ్యాపారులను ఒప్పించి తగ్గింపు ధరలకు చేపట్టిన విక్రయాలు ఎక్కడా కనిపించడం లేదు. ధరల తగ్గింపులో వ్యాపారుల మాయాజాలం వెలుగులోకి వచ్చింది. రిఫైండ్ ఆయిల్, పామాయిల్ ధరలపై గరిష్ట ధరల్ని నిర్ణయించి వాటిని అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది ఆదేశించింది. రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రకమైన ధరలతో వంట నూనెలు విక్రయించాలని వ్యాపారులను మంత్రి నాదెండ్ల అప్పట్లో ఆదేశించారు. శ్రీకాకుళం నుంచి చిత్తూరు వరకు ఒకే రకమైన ధరల్ని అమలు చేస్తున్నామని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల అప్పట్లో చెప్పారు. ఏపీలో ఇప్పుడు ఎక్కడా ఆ ధరలతో విక్రయాలు జరగడం లేదు. రిఫైండ్ ఆయిల్ ధర రూ.150-160 మధ్యలో విక్రయిస్తున్నారు. శ్రీకాకుళంలో ఉన్న ధరలనే చిత్తూరులో కూడా ఉండాలని పౌరసరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల అప్పట్లో వ్యాపారులకు ఆదేశించారు. వంటనూనెల అమ్మకంలో వ్యత్యాసం లేకుండా ఒకే ధరకు అమ్మకం జరపాలని సివిల్ సప్లైస్ శాఖ ఆదేశించింది. వంట నూనెల సప్లయర్స్, డిస్ట్రిబ్యూటర్లు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రతినిధులు, వర్తకులతో సమావేశాన్ని ఏర్పాటు చేసి ప్రతి రేషన్ కార్డుపై రిఫైండ్ ఆయిల్‌ను గరిష్టంగా రూ.124కు, పామాయిల్‌ను రూ.110కు విక్రయించాలని నిర్ణయించారు. ప్రతి ఇంటికి రేషన్ కార్డుపై నెలకు సరిపడా వంట నూనెను ప్రభుత్వం నిర్ణయించిన ధరలకే విక్రయించాలని నిర్ణయించారు. దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం కూడా చేసుకన్నారు. రాష్ట్రంలోని కోటి 49లక్షల కుటుంబాలకు రేషన్ కార్డు సదుపాయం ఉండటంతో వారికి సబ్సిడీ ధరలపై వంట నూనె అందుతుందని చెప్పారు. రేషన్ కార్డులు లేని కుటుంబాలకు సబ్సిడీ ధరలతో నూనెలు విక్రయించాలని మాల్స్‌ను ఆదేశించారు. వంట నూనెల ధరల నియంత్రణ, కృత్రిమ కొరత, నిల్వలను దాచి పెట్టడం వంటి చర్యలపై కఠినంగా వ్యవహరిస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది.

# రాయలసీమ చుట్టూ రాజకీయాలు

కడప, ఫిబ్రవరి 4,(శ్రీచక్ర) కూటమి పవర్‌లోకి వచ్చినప్పటి నుంచి రాయలసీమ మీద స్పెషల్ ఫోకస్ పెట్టిన జనసేనాని..వచ్చే ఎన్నికల నాటికి ఆ నాలుగు జిల్లాలను తన సైన్యంగా మార్చుకునే వ్యూహం అమలు చేస్తున్నారు. అందుకోసం జగన్ కంచుకోట రాయలసీమ మీద నజర్ పెట్టిన సేనాని..పుంగనూరు నుంచి జంగ్ సైరన్ ఊదారు. పవన్ అల్టిమేట్ పొలిటికల్ టార్గెట్ జగన్‌ను కొట్టడం. ఎన్నికలకు ముందు అధః పాతాళానికి తొక్కుతామని చెప్పి మరీ..వైసీపీని 11సీట్లకే పరిమితం చేసిన పవన్..ఇప్పుడు రాయలసీమ జిల్లాలో వైసీపీ తిరిగి కోలుకోకుండా ప్లాన్ చేస్తున్నారు. అందుకోసం వైసీపీకి, జగన్‌కు పెద్ద అండగా ఉండే పెద్దిరెడ్డిని టార్గెట్ చేశారు. పుంగనూరు నుంచి పోరు శంఖారావం పూరించారు. జగన్ తర్వాత వైసీపీలో అతిపెద్ద లీడర్‌గా చెప్పుకునే పెద్దిరెడ్డి ఇలాఖ పుంగనూరులో జనసేన భారీ బహిరంగ సభ నిర్వహించింది. అంతేకాదు పెద్దిరెడ్డికి స్ట్రాంగ్ వార్నింగే ఇచ్చారు జనసేన ప్రధాన కార్యదర్శి నాగబాబు. పెద్దిరెడ్డి ఎవరెవరి ఆస్తులు కబ్జా చేశారో అన్నీ బయటికి తీస్తామన్న ఆయన..సమయం వచ్చినప్పుడు పెద్దిరెడ్డి, జగన్, ద్వారంపూడితో సహా ఎవరినీ వదలిపెట్టేది లేదంటూ హెచ్చరించారు. పైగా అవకాశం దొరికినప్పుడల్లా పుంగనూరుకు వస్తానంటూ క్యాడర్, లీడర్లకు భరోసా ఇచ్చారు నాగబాబు. తమ రాజకీయ వ్యూహంతో వైసీపీని ఉక్కిరిబిక్కిరి చేయాలని చూస్తున్నాయి టీడీపీ, జనసేన. ఇప్పటికే అవినీతి కేసుల ద్వారా ఆ పార్టీ నేతలపై ఒత్తిడి పెంచగా, మరోవైపు రాజకీయంగా వైసీపీని మరింత ఇబ్బందుల్లోకి నెట్టేలా వ్యూహాలు సిద్ధం చేస్తున్నారట. అటవీ భూములను ఆక్రమించారంటూ పెద్దిరెడ్డిపై ఇప్పటికే విచారణ స్టార్ట్ అయింది. ఇక కడపలో మహానాడు నిర్వహిస్తామని టీడీపీ ప్రకటించిన మరునాడే..అదే ప్రాంతంలోని పుంగనూరులో జనసేన సభ నిర్వహించడం రాజకీయంగా ఆసక్తి రేపుతోంది. రాయలసీమలో వైసీపీకి గతంలో గట్టి పట్టు ఉండేది. టీడీపీని స్థాపించి నలభై ఏళ్లు అవుతున్నా, రాయలసీమలోని నాలుగు ఉమ్మడి జిల్లాలకు మూడు జిల్లాల్లో టీడీపీయేతర పార్టీలకే బలం ఎక్కువగా ఉండేది. ఒక్క ఉమ్మడి అనంతపురం జిల్లా మినహాయిస్తే కడప, కర్నూలు, చిత్తూరు ఉమ్మడి జిల్లాల్లో టీడీపీకి చెప్పుకోదగ్గ స్థాయిలో సీట్లు ఎప్పుడూ రాలేదు. మొన్నటి ఎన్నికల్లో వైసీపీపై తీవ్ర వ్యతిరేకత రావడంతో రాయలసీమలో కూటమి సునామీ రేపింది. ఉమ్మడి అనంతపురం జిల్లాను క్లీన్ స్వీప్ చేయగా, కడపలో పది సీట్లకు ఏడు చోట్ల గెలిచింది. చిత్తూరు, కర్నూలు జిల్లాల్లో 12 సీట్లు స్వాధీనం చేసుకుంది. రాయలసీమలో ఇన్ని సీట్లు టీడీపీ ఆవిర్భావం తర్వాత ఎప్పుడూ రాలేదు. దాంతో ఇప్పుడున్న బలాన్ని సుస్థిరం చేసుకోవాలని టీడీపీ ప్రణాళిక రచిస్తోంది. ఇదే సమయంలో అధికార బలంతో రాయలసీమలోనూ జనసేన విస్తరణకు ప్లాన్ రెడీ అయింది. టీడీపీ రాయలసీమ మీద ఫోకస్ పెట్టినా..ఇంత దూకుడుగా వెళ్లడం లేదు. పవన్ మాత్రం అందుకు భిన్నంగా బిహేవ్ చేస్తున్నారు.

# స్పోర్ట్స్ న్యూస్

## భారత జట్టులోకి అతన్ని తీసుకోండి: అశ్విన్

టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తిని ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపిక చేయాలని మాజీ క్రికెటర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నాడు. దుబాయ్ వేదికగా జరిగే ఈ టోర్నీలో అతన్ని ఆడిస్తే టీమిండియాకు కీలకమవుతాడని చెప్పాడు. ఇంగ్లండ్‌తో ఇటీవల ముగిసిన ఐదు టీ20ల సిరీస్‌లో వరుణ్ చక్రవర్తి 14 వికెట్లు పడగొట్టి ప్లేయర్ ఆఫ్ ది సిరీస్‌గా నిలిచాడు. అయితే ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025కి ఎంపిక చేసిన జట్టులో వరుణ్ చక్రవర్తికి అవకాశం దక్కలేదు.తాజాగా తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వరుణ్ చక్రవర్తి గురించి మాట్లాడిన అశ్విన్.. అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. వరుణ్ చక్రవర్తిని భారత వన్డే టీమ్‌లోకి తీసుకోవాలని సలహా ఇచ్చాడు. ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడని వరుణ్ చక్రవర్తిని ముందుగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడించాలన్నాడు. ఓ పేసర్‌ను తప్పించి మరీ వరుణ్ చక్రవర్తిని తీసుకోవాలని సెలెక్టర్లను కోరాడు.'వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఉండాలా? వద్దా? అనేది మాట్లాడుకుందాం. వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు అవకాశం ఉందని అనుకుంటున్నా. ఎందుకంటే ఈ టోర్నీ బరిలో నిలిచే జట్లు ప్రొవిజనల్ టీమ్స్‌ను మాత్రమే ప్రకటించాయి. మార్పులు చేర్పులకు ఇంకా అవకాశం ఉంది. కాబట్టి వరుణ్ చక్రవర్తిని తీసుకునేందుకు ఛాన్స్ ఉంది. ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన భారత జట్టును గమనిస్తే.. ఒక పేసర్‌ను తప్పించి ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకునే అవకాశం ఉంది. చక్రవర్తి కోసం ఎవర్నీ తప్పించాలనేది నాకు తెలియదు. సెలెక్టర్లు ఏం చేస్తారో చూద్దాం.ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లోనూ వరుణ్ చక్రవర్తిని ఆడించాలి. అతన్ని నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించడం అంత సులువైన పనికాదు.



అతను ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తారని అనుకుంటున్నా. ఈ సిరీస్‌లో ఆడించకుంటే అతను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికవ్వడం కష్టమే. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు అందుకున్న వరుణ్ చక్రవర్తిని అభినందిస్తున్నా. ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో అతనే చక్రవర్తి. అతను మరింత ఎదగాలని కోరుకుంటున్నా.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.ఫిబ్రవరి 6 నుంచి ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్ ప్రారంభం కానుండగా.. ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీకి తెరలేవనుంది. ఇప్పటికే ఈ టోర్నీలో పాల్గొనే దేశాలు తమ జట్లను ప్రకటించాయి. భారత్ నలుగురు స్పిన్నర్లతో 15 మంది సభ్యులతో కూడిన జట్టును ఎంపిక చేసింది. ఐసీసీ రూల్స్ ప్రకారం ఫిబ్రవరి 11 వరకు జట్టులో మార్పులు చేర్పులు చేసుకోవడానికి ఛాన్స్ ఉంది. ఈ నేపథ్యంలోనే వరుణ్ చక్రవర్తిని జట్టులోకి తీసుకుంటారనే చర్చ జరుగుతోంది.

## ఫ్యాన్స్ తిట్టినా.. కోహ్లీ భాయ్ మెచ్చుకున్నాడు: హిమాన్షు సంగ్వాన్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ వికెట్ తీసినందుకు తనను ఫ్యాన్స్ తిట్టినా.. ట్రోల్ చేసినా.. ఆయన మాత్రం మెచ్చుకున్నారని రైల్వేస్ పేసర్ హిమాన్షు సంగ్వాన్ తెలిపాడు. 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రంజీ ట్రోఫీ బరిలోకి దిగిన విరాట్ కోహ్లీని హిమాన్షు సంగ్వాన్ క్లీన్ బౌల్డ్ చేసిన విషయం తెలిసిందే. సీనియర్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ ఆదేశించడంతో విరాట్ కోహ్లీ.. ఢిల్లీ తరఫున రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగిన విషయం తెలిసిందే. అరుణ్ జైట్లీ మైదానం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు. విరాట్ కోహ్లీని చూసేందుకు ఎగబడ్డారు. దాంతో ఈ రంజీ మ్యాచ్ అంతర్జాతీయ మ్యాచ్‌ను తలపించింది.అయితే కోహ్లీ మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. 15 బంతులు ఆడి ఓ బౌండరీ సాయంతో 6 పరుగులే చేసి హిమాన్షు సంగ్వాన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అతను వేసిన ఇన్‌స్వింగర్.. కోహ్లీ బ్యాట్, ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి స్టంప్స్‌ను లేపేసింది. రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీకి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. కోహ్లీని ఔట్ చేసిన హిమాన్షు సంగ్వాన్‌పై అతని అభిమానులు ట్రోలింగ్‌కు దిగారు. కోహ్లీని ఔట్ చేసి హిమాన్షు సంగ్వాన్ గట్టిగా సంబరాలు చేసుకున్నారని, అది సరికాదని మండిపడ్డారు.తాజాగా ఓ ఛానెల్‌తో మాట్లాడిన హిమాన్షు సంగ్వాన్.. ఆ మ్యాచ్ అనంతరం తాను కోహ్లీని కలిసి తాను వికెట్ తీసిన బంతిపై ఆటోగ్రాఫ్ తీసుకున్నానని చెప్పాడు. ఈ సందర్భంగా కోహ్లీ తన బౌలింగ్‌ను మెచ్చుకున్నాడని, మరింత కష్టపడాలని సూచించాడని తెలిపాడు. 'ఆటోగ్రాఫ్ కోసం వికెట్ తీసిన బంతిని కోహ్లీ ఇచ్చాను. వెంటనే అతను ఈ బంతితోనేనా నన్ను ఔట్ చేసింది? అని అడిగారు. అద్భుతమైన డెలివరీ అది. ఇలానే కష్టపడు. నీ భవిష్యత్తుకు బెస్ట్ విషెస్'అని తెలిపాడు.నా జీవితంలోనే ఇది అత్యంత ముఖ్యమైన వికెట్. విరాట్ కోహ్లీ దేశం మొత్తానికి స్ఫూర్తిదాయకం. నా జీవితంలోనే ఓ రంజీ మ్యాచ్‌కు మైదానం మొత్తం ప్రేక్షకులు నిండిపోవడం చూశాను. ఇది మాకు చాలా ప్రత్యేకమైన మ్యాచ్.'అని హిమాన్షు సంగ్వాన్ చెప్పుకొచ్చాడు. ఈ మ్యాచ్‌లో ఢిల్లీ విజయం సాధించింది. విరాట్ కోహ్లీ ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు రెడీ అవుతున్నాడు. గురువారం నాగ్‌పూర్ వేదికగా తొలి వన్డే జరగనుంది.



## చరిత్ర సృష్టించిన శివమ్ దూబే.. కోహ్లీ, ధోనీకి సాధ్యం కానీ రికార్డ్ సొంతం!

టీమిండియా బ్యాటింగ్ ఆల్‌రౌండర్ శివమ్ దూబే చరిత్ర సృష్టించాడు. అంతర్జాతీయ టీ20ల్లో అత్యంత అరుదైన ఘనతను సొంతం చేసుకున్నాడు. టీ20 క్రికెట్ దిగ్గజాలు కోహ్లీ, ధోనీ, రోహిత్, సూర్యకుమార్ యాదవ్‌లకు సాధ్యం కానీ వరల్డ్ రికార్డ్‌ను తన పేరిట లిఖించుకున్నాడు. ఇంగ్లండ్‌తో ముంబై వేదికగా జరిగిన ఐదు టీ20 ద్వారా శివమ్ దూబే ఈ ఫీట్ సాధించాడు.వాస్తవానికి ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో శివమ్ దూబేకు అవకాశం దక్కలేదు. తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి, రింకూ సింగ్ గాయపడటంతో వారి స్థానాల్లో బీసీసీఐ శివమ్ దూబే, రమణ్‌దీప్ సింగ్‌లను ఎంపిక చేసింది. రింకూ సింగ్ రీఎంట్రీ ఇచ్చినా.. నితీష్ కుమార్ రెడ్డి పక్కటెముకల గాయంతో సిరీస్ మొత్తానికి దూరమయ్యాడు. రెండో టీ20కే శివమ్ దూబే అందుబాటులోకి వచ్చినా.. అతనికి అవకాశం ఇవ్వలేదు.నాలుగో టీ20లో తుది జట్టులోకి వచ్చిన శివమ్ దూబే సంచలన బ్యాటింగ్‌తో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కంకషన్ గాయం కారణంగా బ్యాటింగ్‌కు మాత్రమే పరిమితమయ్యాడు. అయినా హాఫ్ సెంచరీతో సత్తా చాటాడు. ఆఖరి టీ20లో అభిషేక్ శర్మ విధ్వంసకర శతకంతో చెలరేగగా.. శివమ్ దూబే 13 బంతుల్లో 30 పరుగులతో సత్తా చాటాడు. అనంతరం బౌలింగ్‌లో 2 కీలక వికెట్లు తీసాడు. ఈ ప్రదర్శనతో కంకషన్ సబ్‌స్టిట్యూషన్‌పై వచ్చిన విమర్శలకు తనదైన శైలిలో బదులిచ్చాడు.శివమ్ దూబే సూపర్ పెర్ఫామెన్స్‌తో నాలుగో టీ20లో 15 పరుగులతో గెలిచిన టీమిండియా.. ఆఖరి మ్యాచ్‌లో 150 పరుగుల తేడాతో గెలుపొందింది. దాంతో శివమ్ దూబే తన పేరిట ఓ యూనిక్ రికార్డ్‌ను లిఖించుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో వరుసగా 30 మ్యాచ్‌లు గెలిచిన తొలి ప్లేయర్‌గా చరిత్రకెక్కాడు.2019లో బంగ్లాదేశ్‌తో అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్ర చేసిన శివమ్ దూబే ఇప్పటి వరకు 35 టీ20లు ఆడాడు. దూబే అరంగేట్ర మ్యాచ్‌లో టీమిండియా 7 వికెట్లతో ఓడగా..అతని ఐదో టీ20లోనూ టీమిండియా 8 వికెట్ల తేడాతో ఓడింది. ఆ తర్వాత దూబే ఆడిన 30 మ్యాచ్‌ల్లోనూ భారత్ గెలిచింది.



## వన్డే జట్టులోకి వరుణ్ చక్రవర్తి!



టీమిండియా మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తికి ప్రమోషన్ దక్కినట్లు తెలుస్తోంది. ఇంగ్లండ్‌తో ఐదు టీ20ల సిరీస్‌లో సంచలన బౌలింగ్ ప్రదర్శన కనబర్చిన వరుణ్ చక్రవర్తి 14 వికెట్లతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నీగా నిలిచిన విషయం తెలిసిందే. అతని బౌలింగ్‌ను ఆడేందుకు ఇంగ్లండ్ బ్యాటర్లు తడబడటంతో వన్డే జట్టులోకి తీసుకోవాలనే డిమాండ్ వ్యక్తమైంది. రవిచంద్రన్ అశ్విన్ వంటి మాజీ క్రికెటర్లు వరుణ్ చక్రవర్తిని ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌తో పాటు ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడించాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం వరుణ్ చక్రవర్తి భారత వన్డే జట్టుతో నాగ్‌పూర్‌లోనే ఉన్నట్లు ఓ ప్రముఖ ఛానెల్ జర్నలిస్ట్ తెలిపాడు. అయితే అతన్ని జట్టులోకి తీసుకున్నారా? లేదా? అనేదానిపై ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. కానీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025లో ఆడించాలనే ఉద్దేశంతోనే వరుణ్ చక్రవర్తిని భారత వన్డే జట్టులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారంపై బీసీసీఐతో పాటు టీమిండియా మేనేజ్‌మెంట్ అధికారిక ప్రకటన చేయాల్సి ఉంది.తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా వరుణ్ చక్రవర్తి గురించి మాట్లాడిన అశ్విన్.. అతనిపై ప్రశంసల జల్లు కురిపించాడు. వరుణ్ చక్రవర్తిని భారత వన్డే టీమ్‌లోకి తీసుకోవాలని సలహా ఇచ్చాడు. ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడని వరుణ్ చక్రవర్తిని ముందుగా ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్ ఆడించాలన్నాడు. ఓ పేసర్‌ను తప్పించి మరీ వరుణ్ చక్రవర్తిని తీసుకోవాలని సెలెక్టర్లను కోరాడు.'వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో ఉండాలా? వద్దా? అనేది మాట్లాడుకుందాం. వరుణ్ చక్రవర్తి ఛాంపియన్స్ ట్రోఫీ ఆడేందుకు అవకాశం ఉందని అనుకుంటున్నా. ఎందుకంటే ఈ టోర్నీ బరిలో నిలిచే జట్లు ప్రొవిజనల్ టీమ్స్‌ను మాత్రమే ప్రకటించాయి. మార్పులు చేర్పులకు ఇంకా అవకాశం ఉంది. కాబట్టి వరుణ్ చక్రవర్తిని తీసుకునేందుకు ఛాన్స్ ఉంది. ఈ టోర్నీ కోసం ఎంపిక చేసిన భారత జట్టును గమనిస్తే.. ఒక పేసర్‌ను తప్పించి ఎక్స్‌ట్రా స్పిన్నర్‌గా వరుణ్ చక్రవర్తిని తీసుకునే అవకాశం ఉంది. చక్రవర్తి కోసం ఎవర్నీ తప్పించాలనేది నాకు తెలియదు. సెలెక్టర్లు ఏం చేస్తారో చూద్దాం.ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లోనూ వరుణ్ చక్రవర్తిని ఆడించాలి. అతన్ని నేరుగా ఛాంపియన్స్ ట్రోఫీ ఆడించడం అంత సులువైన పనికాదు. అతను ఇప్పటి వరకు వన్డే క్రికెట్ ఆడలేదు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇస్తారని అనుకుంటున్నా. ఈ సిరీస్‌లో ఆడించకుంటే అతను ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికవ్వడం కష్టమే. ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డు అందుకున్న వరుణ్ చక్రవర్తిని అభినందిస్తున్నా. ప్రస్తుతం అంతర్జాతీయ టీ20ల్లో అతనే చక్రవర్తి. అతను మరింత ఎదగాలని కోరుకుంటున్నా.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు.

## విరాట్ కోహ్లీని ఊరిస్తున్న 19 ఏళ్ల సచిన్ రికార్డ్!


ఇంగ్లండ్‌తో మూడు వన్డేల సిరీస్‌కు ముందు టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఓ అరుదైన వరల్డ్ రికార్డ్ ఊరిస్తోంది. గత 19 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న ఆ రికార్డ్‌ను అందుకునేందుకు విరాట్ కోహ్లీ 94 పరుగుల దూరంలో ఉన్నాడు. ఇంగ్లండ్‌తో నాగ్‌పూర్ వేదికగా గురువారం జరిగే తొలి వన్డేలో ఈ పరుగులు చేసినా.. లేదా ఈ సిరీస్‌లో మూడు మ్యాచ్‌ల్లో చేసినా.. 19 ఏళ్ల రికార్డ్‌ను విరాట్ కోహ్లీ అధిగమించనున్నాడు.ప్రస్తుతం ఆ రికార్డ్ టీమిండియా దిగ్గజం, క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ పేరిట ఉంది. వన్డే క్రికెట్‌లో అత్యంత వేగంగా 14 వేల పరుగుల మైలు రాయి అందుకున్న క్రికెటర్‌గా సచిన్ టెండూల్కర్ కొనసాగుతున్నాడు. సచిన్ టెండూల్కర్ 350 వన్డే ఇన్నింగ్స్‌ల్లో ఈ ఫీట్ సాధించాడు. 2006లో పాకిస్థాన్‌తో పెషావర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో సెంచరీ చేయడం ద్వారా సచిన్ ఈ ఫీట్ సాధించాడు. అయితే ఈ మ్యాచ్‌లో టీమిండియా డక్‌వర్త్ లూయిస్ ప్రకారం 7 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.ప్రస్తుతం విరాట్ కోహ్లీ 283 వన్డే ఇన్నింగ్స్‌ల్లో 58.18 సగటుతో 13906 పరుగులు చేశాడు. ఇందులో 50 శతకాలతో పాటు 72 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మరో 94 పరుగులు చేస్తే వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయి అందుకోనున్నాడు. గతేడాది మూడే వన్డేలు ఆడిన కోహ్లీ.. శ్రీలంకతో 58 పరుగులే చేశాడు. ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్‌లో కోహ్లీ 94 పరుగులు చేస్తే సచిన్ పేరిట ఉన్న వరల్డ్ రికార్డ్‌ను అధిగమించనున్నాడు.ప్రస్తుతం ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ తర్వాత కుమార సంగక్కర ఉన్నాడు. అతను 2015లో ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో 14 వేల పరుగుల మైలురాయి అందుకున్నాడు. అతనికి ఈ ఫీట్ అందుకోవడానికి 378 ఇన్నింగ్స్‌లు పట్టింది. మరే బ్యాటర్ వన్డేల్లో 14వేల పరుగులు చేయలేదు.ప్రస్తుతం విరాట్ కోహ్లీ పేలవ ఫామ్‌తో సతమతమవుతున్నాడు. ఆస్ట్రేలియాతో ఐదు టెస్ట్‌ల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో దారుణంగా విఫలమయ్యాడు. రంజీ ట్రోఫీలోనూ తీవ్రంగా నిరాశపరిచాడు. ఈ క్రమంలోనే తన బ్యాటింగ్ శైలికి సరిగ్గా సరిపోయే వన్డే ఫార్మాట్‌తో మళ్లీ రిథమ్ అందుకోవాలనే కసితో కోహ్లీ ఉన్నాడు. ఈ సిరీస్ ముగిసిన అనంతరం ఫిబ్రవరి 19 నుంచి ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఈ మెగా టోర్నీకి ముందు కోహ్లీ రాణించడం చాలా కీలకం.



## కోహ్లీని అలా ఔట్ చేయాలని బస్ డ్రైవర్ చెప్పాడు: హిమాన్షు సంగ్వాన్

టీమిండియా స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని క్లీన్ బౌల్డ్ చేసిన రైల్వేస్ పేసర్ హిమాన్షు సంగ్వాన్ రాత్రికి రాత్రే ఓవర్‌నైట్ స్టార్‌గా మారాడు. 12 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత రంజీ ట్రోఫీ ఆడిన విరాట్ కోహ్లీకి హిమాన్షు సంగ్వాన్ పీడ కలను మిగిల్చాడు. అరుణ్ జైట్లీ మైదానం వేదికగా ఢిల్లీతో జరిగిన మ్యాచ్‌లో హిమాన్షు సంగ్వాన్ స్టన్నింగ్ ఇన్‌స్వింగర్‌తో విరాట్ కోహ్లీని ఔట్ చేసిన విషయం తెలిసిందే.సీనియర్ ఆటగాళ్లంతా దేశవాళీ క్రికెట్ ఆడాలని బీసీసీఐ ఆదేశించడంతో విరాట్ కోహ్లీ.. ఢిల్లీ తరఫున రైల్వేస్‌తో జరిగిన మ్యాచ్‌లో బరిలోకి దిగిన విషయం తెలిసిందే. అరుణ్ జైట్లీ మైదానం వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌కు ప్రేక్షకులు భారీ సంఖ్యలో హాజరయ్యారు.విరాట్ కోహ్లీని చూసేందుకు ఎగబడ్డారు. దాంతో ఈ రంజీ మ్యాచ్ అంతర్జాతీయ మ్యాచ్‌ను తలపించింది. కానీ కోహ్లీ మాత్రం తీవ్రంగా నిరాశపరిచాడు. 15 బంతులు ఆడి ఓ బౌండరీ సాయంతో 6 పరుగులే చేసి హిమాన్షు సంగ్వాన్ బౌలింగ్‌లో ఔటయ్యాడు. అతను వేసిన ఇన్‌స్వింగర్.. కోహ్లీ బ్యాట్, ప్యాడ్ గ్యాప్ నుంచి దూసుకెళ్లి స్టంప్స్‌ను లేపేసింది.రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీకి బ్యాటింగ్ చేసే అవకాశం రాలేదు. ఈ వికెట్‌తో హిమాన్షు సంగ్వాన్ అందరి దృష్టిని ఆకర్షించాడు. అయితే కోహ్లీని ఔట్ చేసేందుకు ఐదో స్టంప్ లైన్‌లో బంతులు వేయాలని తమ టీమ్ బస్ డ్రైవర్ చెప్పాడని తాజాగా ఓ ఇంటర్వ్యూలో హిమాన్షు సంగ్వాన్ చెప్పుకొచ్చాడు.'ఈ మ్యాచ్‌కు ముందు ఢిల్లీ తరఫున విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్ బరిలోకి దిగుతున్నారని వార్తలు వచ్చాయి. ఈ మ్యాచ్‌ను ప్రత్యక్ష ప్రసారం చేస్తారనే విషయం కూడా మాకు తెలియదు. ఆ తర్వాత నెమ్మదిగా రిషభ్ పంత్ ఆడటం లేదని, కోహ్లీ మాత్రం బరిలోకి దిగుతున్నాడని, ఈ మ్యాచ్ లైవ్ ఉందని ఒక్కొక్కటిగా తెలిసాయి. రైల్వేస్ పేస్ విభాగాన్ని నేనే నడిపిస్తున్నాను. దాంతో జట్టులోని ప్రతీ ఒక్కరు విరాట్ కోహ్లీని నేనే ఔట్ చేస్తానని అనుకున్నారు.






# అల్లు అర్జున్, త్రివిక్రమ్.. అసలు అప్డేట్ అప్పుడే..



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ 'పుష్ప 2'తో కెరియర్ లోనే బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ సొంతం చేసుకున్నారు. ఈ సినిమా ఇండస్ట్రీలో అన్ని రకాల రికార్డులని తిరగరాసింది. తెలుగులో 'బాహుబలి 2' పేరు మీద ఉన్న రికార్డులని సైతం లాగేసుకుంది. రీసెంట్ ఈ మూవీ నెట్ ఫ్లిక్స్ ఓటీటీలో రిలీజ్ అయ్యి అద్భుతమైన ఆదరణతో ట్రెండింగ్ లో కొనసాగుతోంది. ఇదిలా ఉంటే అల్లు అర్జున్ మెల్లగా 'పుష్ప 2' మూడ్ నుంచి బయటకొచ్చి త్రివిక్రమ్ శ్రీనివాస్ మూవీకి సిద్ధం కాబోతున్నాడు. ఇప్పటికే త్రివిక్రమ్ అండ్ టీమ్ ఈ సినిమాకి సంబందించిన పనులని మొదలు పెట్టింది. మైథలాజికల్ కథాంశంతో ఈ సినిమా తెరకెక్కబోతున్నట్లు తెలుస్తోంది. అలాగే 500 కోట్లకి పైగా బడ్జెట్ తో ఈ చిత్రాన్ని నిర్మించబోతున్నారంట. అల్లు అర్జున్ మార్కెట్ రేంజ్ కూడా 'పుష్ప 2' తర్వాత పెరిగింది. ముఖ్యంగా నార్త్ లో విపరీతమైన క్రేజ్ ఉంది. ఈ నేపథ్యంలో బన్నీపై నెక్స్ట్ ఎంత బడ్జెట్ పెట్టిన కచ్చితంగా రికవరీ వస్తుందనే నమ్మకం మేకర్స్ లో ఉంది. త్రివిక్రమ్ శ్రీనివాస్ కూడా ఈ చిత్రంతో పాన్ ఇండియా డైరెక్టర్ అనే ఇమేజ్ తెచ్చుకోవాలని అనుకుంటున్నాడు. ఇదిలా ఉంటే ఈ సినిమాకి సంబందించిన కీలక అప్డేట్ ఇప్పుడు బయటకొచ్చింది. ఈ సినిమాని ఉగాదికి గ్రాండ్ గా ఎనౌన్స్ చేయబోతున్నారని ఇండస్ట్రీ వర్గాలలో వినిపిస్తోంది. అలాగే ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్ అనిరుద్ రవిచందర్ ని త్రివిక్రమ్ శ్రీనివాస్ తీసుకుంటున్నారంట. 'అజ్ఞాతవాసి' సినిమాతో అనిరుద్ ని త్రివిక్రమ్ శ్రీనివాస్ టాలీవుడ్ కి పరిచయం చేశారు. ఈ సినిమా సాంగ్స్ కి సూపర్ రెస్పాన్స్ వచ్చిన మూవీ కమర్షియల్ డిజాస్టర్ గా మారింది. దీని తర్వాత 'అరవింద సమేత' సినిమా కోసం త్రివిక్రమ్ మరల అనిరుద్ ని తీసుకోవాలని తీసుకున్నారు. తరువాత ఏమైందో ఆ స్థానంలోకి థమన్ వచ్చారు. అయితే అనిరుద్ ప్రస్తుతం పాన్ ఇండియా మ్యూజిక్ డైరెక్టర్ గా మంచి జోరుమీద ఉన్నాడు. వరుసగా సక్సెస్ లు అందుకుంటున్నారు. అతను మ్యూజిక్ అందిస్తున్న సినిమాలన్నీ మంచి టాక్ తెచ్చుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో త్రివిక్రమ్ శ్రీనివాస్ మరోసారి అనిరుద్ తో వర్క్ చేయాలని డిసైడ్ అయినట్లు తెలుస్తోంది. అందులో భాగంగా 'ఒం 22' సినిమా మ్యూజిక్ డైరెక్టర్ గా అతనిని ఖరారు చేసినట్లు ఇండస్ట్రీ వర్గాలలో ప్రచారం నడుస్తోంది. మరి ఇది ఎంత వరకు వాస్తవం అనేది తెలియాలంటే మేకర్స్ అధికారికంగా ప్రకటించే వరకు ఎదురుచూడాల్సిందే.

# తండేల్.. హైప్ ఏ రేంజ్ లో ఉందంటే..



టాలీవుడ్ యువసామ్రాట్ నాగచైతన్య, సాయి పల్లవి జంటగా నటించిన "తండేల్" సినిమా భారీ అంచనాలు క్రియేట్ చేసుకుంటున్న విషయం తెలిసిందే. ప్రేమ, యాక్షన్, ఫీల్ గుడ్ ఎమోషన్స్ తో ఈ సినిమాను దర్శకుడు చందూ మొండేటి భారీ స్థాయిలో రూపొందించారు. సముద్రం నేపథ్యంలో జరిగే ఓ నిజ సంఘటన ఆధారంగా తెరకెక్కిన ఈ సినిమా ప్రేక్షకుల్లో భారీ ఆసక్తిని రేకెత్తిస్తోంది. ట్రైలర్ అన్నీ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈ సినిమాకు దేవిశ్రీ ప్రసాద్ అందించిన సంగీతం కూడా హైలైట్‌గా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పాటలు ఓ రేంజ్‌లో ట్రెండింగ్‌లోకి రావడంతో పాటు, సినిమాపై అంచనాలను భారీగా పెంచేశాయి. ముఖ్యంగా "బుజ్జితల్లి" పాట ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంది. అన్ని భాషల్లోనూ ఈ సినిమా గురించి చర్చ జరుగుతోంది. ఇక ప్రమోషన్ విషయంలో చిత్రబృందం కొత్త పంథాలో ముందుకెళ్లడం వల్ల సినిమా బజ్ రోజురోజుకూ పెరుగుతోంది. హైదరాబాద్, చెన్నై, ముంబైలో జరిగిన ఈవెంట్స్ సినిమాకు భారీ స్థాయిలో గుర్తింపు తెచ్చాయి. లేటెస్ట్ గా మరో అద్భుతమైన రికార్డు "తండేల్" తన ఖాతాలో వేసుకుంది. ప్రముఖ సినిమా డేటాబేస్ అయిన ఎఓఆఎ విడుదల చేసిన "మోస్ట్ ఆంటిసిపేటెడ్ ఇండియన్ మూవీస్" జాబితాలో "తండేల్" అగ్రస్థానాన్ని దక్కించుకుంది. ఈ జాబితాలో బాలీవుడ్, కోలీవుడ్, మలయాళ సినిమాలను వెనక్కి నెట్టి, "తండేల్" 23.7% రియల్ టైమ్ పాపులారిటీతో నంబర్ 1 స్థానాన్ని దక్కించుకోవడం విశేషం. ఈ రికార్డు చూస్తేనే తెలుగు ప్రేక్షకులు ఈ సినిమాపై ఎంత ఆసక్తిగా ఎదురు చూస్తున్నారో అర్థమవుతుంది. సాధారణంగా హిందీ సినిమాలు లిస్టులో టాప్ పొజిషన్‌లో ఉంటాయి. కానీ ఈసారి టాలీవుడ్ సినిమా నెంబర్ 1 ర్యాంక్ దక్కించుకోవడం గర్వించదగిన విషయం. ఇది టాలీవుడ్ స్థాయిని మరోసారి నిరూపించింది. ఇప్పటికే సినిమా ప్రమోషన్స్ భారీ స్థాయిలో జరుగుతున్నాయి. అల్లు అరవింద్ సమర్పణలో బన్నీ వాసు నిర్మిస్తున్న ఈ సినిమా భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది.! సముద్రంతో కలిసి జీవించే శ్రీకాకుళం మత్స్యకారుల జీవితంలో జరిగిన ఓ కథను తెరపై తెచ్చే ప్రయత్నంగా "తండేల్" తెరకెక్కింది. ప్రేమకథ, యాక్షన్, భావోద్వేగాల మేళవింపుతో రూపొందిన ఈ సినిమా ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా విడుదల కాబోతోంది. టీజర్, ట్రైలర్‌కి వచ్చిన రెస్పాన్స్, ఎఓఆఎ ర్యాంక్ చూస్తుంటే "తండేల్" తెలుగు చిత్ర పరిశ్రమకు మరొక బిగ్ హిట్‌గా నిలిచే అవకాశం ఉందని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటికే అన్ని భాషల్లోనూ విపరీతమైన క్రేజ్ తెచ్చుకున్న ఈ సినిమాపై టాలీవుడ్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. ఓ నిజ సంఘటన ఆధారంగా రూపొందిన ఈ చిత్రం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని కలిగించబోతుందని చిత్రబృందం ధీమాగా ఉంది. మరి ఫిబ్రవరి 7న ఈ మోస్ట్ ఆంటిసిపేటెడ్ సినిమా ఏ స్థాయిలో అలరిస్తుందో చూడాలి.

# గ్యాంగ్ స్టర్ గా నేచురల్ స్టార్..బాడీలో భారీ మార్పులా!

నేచురల్ స్టార్ నాని- యంగ్ డైరెక్టర్ శ్రీకాంత్‌తో ఓదెల మరోసారి చేతులు కలిపిన సంగతి తెలిసిందే. బ్లాక్ బస్టర్ 'దసరా' తర్వాత ఇద్దరి కాంబినేషన్ లో రాబోతోన్న మరో చిత్రం కావడంతో అంచనాలు భారీగా ఉన్నాయి. ఈసారి నేచురల్ స్టార్ ని ఎలాంటి పాత్రలో చూపించబోతున్నాడు? ఎలాంటి కంటెంట్ తో రాబోతున్నాడు? అన్న ఎగ్జైట్ మెంట్ అభిమానుల్లో పెరిగిపోతుంది. ఇంత వరకూ స్టోరీకి సంబంధించి ఎలాంటి లీక్ బయటకు రాలేదు లార్జర్ దెన్ లైఫ్ స్టోరీనే సిద్దం చేసినట్లు లీకులందాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఇదొక గ్యాంగ్ స్టర్ డ్రామా స్టోరీ అని తెలిసింది. ఇందులో నాని గ్యాంగ్ స్టర్ పాత్రలో కనిపించనున్నాడు. నాని లుక్ పూర్తి మాసివ్ గా ఉంటుందిట. దీనిలో భాగంగా నాని శరీరంలో భారీ మార్పులు తీసుకొస్తున్నాడుట. సిక్స్ ప్యాక్ లుక్ లో కనిపించనున్నాడని సమాచారం. ఈ సిక్స్ ప్యాక్ పూర్తి నేచురల్ గా ఉండబోతుందిట. అంటే జిమ్ కి వెళ్లి కసరత్తులు చేస్తే వచ్చే సిక్స్ ప్యాక్ లుక్ లో కాకుండా? బాల్యం నుంచి రాటుదేలిన వ్యక్తి బాడీ షేప్ ఎలా ఉంటుందో? అలాంటి లుక్ లో నాని కనిపించనున్నాడుట. అంటే నేచురల్ గా సిక్స్ ప్యాక్ ఫామ్ అయితే ఎలా ఉంటుందో? అలాంటి లుక్ లో కనిపిస్తాడని సమాచారం. అందుకోసం నాని భారీగా వెయిట్ తగ్గుతున్నాడుట. ఇప్పటికే డైట్ ప్లాన్ వర్కౌట్ మొదలు పెట్టినట్లు తెలిసింది. కేవలం ఒక పూట మాత్రమే శరీరానికి అవసరమైన మితమైన ఫుడ్ తీసుకుంటున్నాడుట. నేచురల్ సిక్స్ ప్యాక్ కి డైట్ కీలకం. జిమ్ లో కూడా అంతే కష్టపడాలి. ప్రస్తుతం ఈ ప్రణాళికతోనే నాని లుక్ మార్చే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం శ్రీకాంత్ ప్రీ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉన్నాడు. దీనిలో భాగంగా నటీనటులు, సాంకేతిక నిపుణులను ఎంపిక చేస్తున్నారు.





# ప్రభాస్.. ప్రళయ కాల రుద్రుడు

కన్నప్ప సినిమా గురించి గత కొద్ది రోజులుగా మంచి హైప్ క్రియేట్ అవుతోంది. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తూ అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న ఈ పాన్ ఇండియా ప్రాజెక్ట్, అత్యంత భారీ బడ్జెట్‌తో రూపొందుతోంది. ఈ సినిమాలో టాలీవుడ్, బాలీవుడ్, మలయాళం, తమిళ ఇండస్ట్రీలకు చెందిన అగ్ర నటులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ప్రాచీన భారతీయ కన్నప్ప కథాంశం ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్ కూడా సినీ ప్రేమికుల్లో భారీ ఉత్సాహాన్ని కలిగిస్తోంది.ఇప్పటికే రిలీజ్ అయిన టీజర్, ఇతర పోస్టర్స్ ప్రేక్షకులను ఆకట్టుకోగా, తాజాగా మరో కీలక అప్డేట్ వచ్చింది. ఈ సినిమా భారీ తారాగణంతో రూపొందుతోంది. మంచు విష్ణు టైటిల్ రోల్ లో కనిపించనుండగా, బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్, మలయాళ మెగాస్టార్ మోహన్ లాల్, శరత్ కుమార్, కాజల్ అగర్వాల్, మధు, అర్పిత రాంకా, సంపత్ రాజ్, దేవరాజ్, బ్రహ్మానందం, సప్తగిరి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మోహన్ బాబు నిర్మాతగా వ్యవహరిస్తుండగా, ముకేష్ కుమార్ సింగ్ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్ కోసం అద్భుతమైన విజువల్ ఎఫెక్ట్స్ మరియు టెక్నికల్ స్టాండర్డ్స్ ని అమలు చేస్తున్నారు. ఇప్పుడు ఈ సినిమాకు సంబంధించి ప్రేక్షకులను ఆశ్చర్యపరిచే అప్డేట్ వచ్చింది. రెబల్ స్టార్ ప్రభాస్ ఈ సినిమాలో రుద్ర అవతారంలో కనిపించనున్నాడు. ఈరోజు విడుదలైన కొత్త పోస్టర్‌లో ప్రభాస్ అత్యంత పవర్‌ఫుల్ లుక్‌లో దర్శనమిచ్చాడు. త్రిశూలం చేతబట్టి, గంభీరమైన శివతాండవం భంగిమలో కనిపిస్తున్న ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. "ప్రళయ కాల రుద్రుడు! త్రికాల మార్గదర్శకుడు !! శివాజ్ఞ పరిపాలకుడు !!!" అనే క్యాప్షన్ పోస్టర్‌పై ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రభాస్ ఈ సినిమాలో నందీశ్వరుడి పాత్రలో నటిస్తున్నట్లు తెలుస్తోంది. ఆయన లుక్ చూసిన వెంటనే ఆడియెన్స్‌లో భారీ హైప్ క్రియేట్ అయింది. గతంలో టాలీవుడ్‌లో ఇలాంటి పవర్‌ఫుల్ పాత్రలు చాలా తక్కువగా తెరకెక్కాయి. అయితే కన్నప్ప సినిమాలో ప్రభాస్ లుక్ చూసిన తర్వాత ఈ సినిమా మంచి హైప్ కలిగి ఉండేలా ఉంది. టీజర్, ఇతర అప్‌డేట్స్ తోనే సినిమాపై అంచనాలు పెరిగిన నేపథ్యంలో, ఈ రుద్ర లుక్ పోస్టర్ మరోసారి సినిమాకు పబ్లిసిటీని పెంచింది. కన్నప్ప సినిమా ఏప్రిల్ 25, 2025న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ప్రాచీన భారతీయ సంస్కృతిని, భక్తి, యుద్ధ శౌర్యాన్ని కలిపి ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన ప్రతి అప్డేట్‌ను ప్రతీ సోమవారం విడుదల చేస్తూ వస్తున్నారు. కన్నప్ప కథలో ఉన్న మైథలాజికల్ ఎలిమెంట్స్, ప్రభాస్ వంటి స్టార్ హీరోల పాత్రలు సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉన్నాయి. ప్రస్తుతం బెంగుళూరు, చెన్నైలో షూటింగ్ కార్యక్రమాలు చివరి దశకు చేరుకోగా, త్వరలో సినిమా మిగతా పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుకానున్నాయి. ఈ ప్రాజెక్ట్ తెలుగు ఇండస్ట్రీలో అత్యంత హైప్ క్రియేట్ చేస్తున్న చిత్రాల్లో ఒకటిగా నిలుస్తోంది.




Printed and Published and Owned by **Dr. K. HARINATHA REDDY** on behalf of **Abhyudaya Publications, cell : 098483 34101, Printed at Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh and Published From **Abhyudaya Publications,** D. No. 203 IInd Floor, SOMA Arcade, Raj Theater Road, Kurnool - 518004, Kurnool Dist., Andhra Pradesh, **Editor : Gudur Gopal, RNI No. APTEL/2012/46940,** e-mail: **sreechakratelugu@gmail.com.**